RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham   KARIMNAGAR   VOLUME:17   ISSUE:364  FRIDAY ,APRIL ,1,2026   PAGES:20   COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం  కరీంనగర్  సంపుటి :17  సంచిక :364  శుక్రవారం ,  మే  1, 2026,  పేజీలు -20  వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పిల్లల దత్తతలో జాగ్రత్తలు తీసుకోవాలి

## మంత్రి సీతక్క సూచన



తెలంగాణ పత్రిక ప్రతినిధి

పిల్లల దత్తత విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలంగాణ రాష్ట్ర శిశు, సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. దత్తత కావాలనుకున్న వారు ఐసీడీసీని సంప్రదించాలని సూచించారు. శుక్రవారం కాచిగూడ బస్ టెర్మినల్‌లో అమ్మఒడి తల్లిపాల ఫీడింగ్ కేంద్రాన్ని, కాచిగూడ రైల్వే - మిగతా2లో

## రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత

### అధికారులతో సమీక్షించిన డిప్యూటి సిఎం భట్టి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిరంతరాయంగా కరెంట్ సరఫరా చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజాభవన్‌లో విద్యుత్ సరఫరా పై ఇంధన శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలో భానుడి భగభగలకు తోడు ఇళ్లు, కార్యాలయాల్లో ఏసీలు, కూలర్ల వాడకం విపరీతంగా పెరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. దీనికి వ్యవసాయ అవసరాలు కూడా తోడవడంతో గ్రిడ్ పై ఒత్తిడి పెరుగుతోందని పేర్కొన్నారు. - మిగతా2లో



## కార్మిక చట్టాలను కాలరాస్తున్న బిజెపి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ వర్గాల ప్రయోజనాలే మిన్నగా భావిస్తున్నదని సిపిఐ జనగామ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రాజిరెడ్డి అన్నారు. కార్మికుల పట్ల బిజెపికి కనీస సానుభూతి కూడా లేకుండా పోయిందన్నారు. మేడే సందర్భంగా ఆయన కార్మికులకు అభినందనలు - మిగతా2లో

## నేనసలే మంచి వాడిని కాను



తెలంగాణ పత్రిక ప్రతినిధి

దాదాపు రెండు నెలలుగా కొనసాగుతున్న ఘర్షణను ముగించాలనే ఇరాన్ ప్రతిపాదనను అంగీకరించాలంటే తమ షరతులకు ఒప్పుకోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునే వరకు ఆ దేశంతో శాంతి ఒప్పందం కుదరదని ఆయన తెలిపారు. అప్పటివరకు ఇరాన్ పై అమెరికా నౌకా - మిగతా2లో

## నాకొచ్చే రూ.1లక్ష వేతనం ట్రస్టులకు ఇస్తా: వి.హనుమంతరావు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా తనకు నెలకు రూ.1 లక్ష వేతనం వస్తుందని, తన రెండేళ్ల పదవీ కాలంలో వచ్చే మొత్తాన్ని ఫీజులు కట్టలేని స్థితిలో ఉన్న విద్యార్థుల కోసం ఇస్తానని వి. హనుమంతరావు ప్రకటించారు. కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్‌ను తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా - మిగతా2లో

## ‘టీఆర్ఎస్’ నాకు రాసిపెట్టి ఉందేమో: కవిత



తెలంగాణ పత్రిక ప్రతినిధి

‘టీఆర్ఎస్ పార్టీ నాకు రాసి ఉందేమో’ అని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. కవిత ప్రకటించిన రాజకీయ పార్టీ ‘టీఆర్ఎస్’కు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదముద్ర వేసింది. అయితే తెలంగాణ రాష్ట్ర సేనకు బదులు తెలంగాణ రక్షణ సేన పేరును ఆమోదించింది. టీఆర్ఎస్ పార్టీకి అనుమతిస్తూ బంజారాహిల్స్‌లోని కవిత నివాసంలో ఎన్నికల సంఘం అధికారులు ఆమెకు లేఖను అందజేశారు. ఈ నేపథ్యంలో, ‘టీఆర్ఎస్’కు ఆమోదం తెలపడం పై కవిత ‘ఎక్స్’ వేదికగా స్పందించారు. తొలుత తాను సూచించిన - మిగతా2లో

## యువ పోలీసుల చేతుల్లోనే పోలీస్ శాఖ ప్రతిష్ట

తెలంగాణ పత్రిక ప్రతినిధి

రాష్ట్ర డీజీపీ బి. శివధర్‌రెడ్డికి తెలంగాణ పోలీస్ అకాడమిలో ఘనమైన వీడ్కోలు లభించింది. గురువారం ఆయన రిటైర్డ్ అవుతున్న సందర్భంగా పోలీస్ అధికారులు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా శివధర్ రెడ్డి మాట్లాడుతూ..32 ఏళ్లు సుదీర్ఘకాలంలో ఎన్నో అనుభవాలు, అనుభూతులు మిగిలాయన్నారు. వృత్తిలో భాగంగా పలు సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. పోలీసింగ్ విధానంలో నేడు అనేక మార్పులు చోటు చేసుకున్నాయని, - మిగతా2లో



## త్వరలో ట్రైబల్ వర్సిటి క్యాంపస్ నిర్మాణం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

సమ్మక్క- సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. మే 10న హైదరాబాద్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. రూ.7,823 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తారని చెప్పారు. - మిగతా2లో

## బెంగాల్లో విజయం ముమ్మాటికీ టిఎంసిదే

### వీడియో సందేశం విడుదల చేసిన మమతా బెనర్జీ



తెలంగాణ పత్రిక ప్రతినిధి

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో 226 కంటే ఎక్కువ సీట్లను టీఎంసీ గెలుస్తుందని స్పష్టం - మిగతా2లో

## కుప్పం విమానాశ్రయానికి తొలగిని అడ్డంకులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

చిత్తూరు జిల్లాలో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న కుప్పం విమానాశ్రయ ప్రాజెక్టుకు పెద్ద ఊరట లభించింది. భూసేకరణ పై కొనసాగుతున్న న్యాయ పరమైన వివాదాలకు ముగింపు పలుకుతూ సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. కుప్పం విమానాశ్రయం కోసం చేపట్టిన భూసేకరణను - మిగతా2లో



## పిల్లల దత్తతలో జాగ్రత్తలు తీసుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

దత్తత కావాలనుకున్న వారు ఐసీడీసీని సంప్రదించాలని సూచించారు. శుక్రవారం కాచిగూడ బస్ టెర్మినల్‌లో అమ్మఒడి తల్లిపాల ఫీడింగ్ కేంద్రాన్ని, కాచిగూడ రైల్వేస్టేషన్‌లో పిల్లల దత్తత కేంద్రాన్ని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు. సమ్మక్క - సారలమ్మ జాతరలో పిల్లల తల్లులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో, జన సమూహ ప్రాంతాల్లో, బస్సు టెర్మినల్, రైల్వేస్టేషన్, బస్టాండ్‌లలో తల్లిపాల ఫీడింగ్ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక, శిశు, సంక్షేమ శాఖ అధికారులు, రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాకొచ్చే రూ.1 లక్ష వేతనం ట్రస్టులకు ఇస్తా: వి.హనుమంతరావు

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్‌ను తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా (బీసీ సంక్షేమం, అభివృద్ధి) నియమించిన విషయం తెలిసిందే. ఆయనకు కేబినెట్ హోదా ఉంటుంది. ఈరోజు ఆయన మాట్లాడుతూ, తన పదవీ కాలం రెండేళ్ల పాటు ఉంటుందని, ప్రతి నెల రూ.1 లక్ష వేతనం వస్తుందని తెలిపారు. ఈ మొత్తాన్ని పేద విద్యార్థులకు అందించేలా ట్రస్టులకు ఇస్తానని హామీ ఇచ్చారు. తనకు కీలక పదవిని అప్పగించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తాను ఏది అడిగినా కాంగ్రెస్ పార్టీ కాదనలేదని పేర్కొన్నారు. ఖమ్మం పార్లమెంట్ టిక్కెట్ అడిగితే, రాజీవ్ గాంధీ తనపై అభిమానంతో రెండుసార్లు ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా రెండుసార్లు ఈ ప్రాంతానికి వచ్చినట్లు తెలిపారు. రాజీవ్ గాంధీ చనిపోయిన తర్వాత కూడా తనను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించిందని అన్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్టుగా కులగణనను గ్రామగ్రామానికి తీసుకువెళతానని అన్నారు. బడుగు, బలహీనవర్గాలకు న్యాయం చేయాలనే రేవంత్ రెడ్డి ఆశయాన్ని ముందుకు తీసుకువెళతానని అన్నారు. ప్రధాని మోదీ ఓబీసీలకు ఏం చేశారో చెప్పాలని నిలదీశారు.

## 'టీఆర్ఎస్' నాకు రాసిపెట్టి ఉందేమో: కవిత

-మొదటిపేజీ తరువాయి

టీఆర్ఎస్ పార్టీకి అనుమతిస్తూ బంజారాహిల్స్‌లోని కవిత నివాసంలో ఎన్నికల సంఘం అధికారులు ఆమెకు లేఖను అందజేశారు. ఈ నేపథ్యంలో, 'టీఆర్ఎస్'కు ఆమోదం తెలపడంపై కవిత 'ఎక్స్' వేదికగా స్పందించారు. తొలుత తాను సూచించిన తెలంగాణ రాష్ట్ర సేనకు బదులు తెలంగాణ రక్షణ సేనకు ఈసీ ఆమోదం తెలిపింది. అయితే రెండింటి సంక్షిప్త నామాలు 'టీఆర్ఎస్' కావడంతో కవిత హర్షం వ్యక్తం చేశారు. "తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)కు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం తెలిపిందని తెలంగాణ సమాజానికి తెలియజేస్తున్నాను. టీఆర్ఎస్‌కు ఆమోదం లభించడం సంతోషంగా ఉంది. రెండు దశాబ్దాలుగా తెలంగాణ సాంస్కృతిక పరిరక్షణ, పునరుజ్జీవం కోసం నేను చేసిన కృషిని కొనసాగిస్తూ, ఇక ముందు కూడా తెలంగాణ అస్తిత్వ పరిరక్షణే ధ్యేయంగా అంకితభావంతో పనిచేస్తానని తెలియజేస్తున్నాను" అని కవిత పేర్కొన్నారు. జనవరి 2026లో జాతీయ ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఐదు పేర్లతో దరఖాస్తు చేసుకున్నామని, అందులో మూడవ ప్రాధాన్యత గా మేము ఇచ్చిన పేరును ఈసీ ఆమోదించడం కేవలం యాదృచ్ఛికమని పేర్కొన్నారు. 'టీఆర్ఎస్' నాకు రాసి పెట్టి ఉందేమో అని పేర్కొన్నారు.

## త్వరలో ట్రైబల్ వర్సిటి క్యాంపస్ నిర్మాణం

-మొదటిపేజీ తరువాయి

సమ్మక్క- సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. మే 10న హైదరాబాద్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. రూ.7,823 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తారని చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి ఈమేరకు మీడియాతో మాట్లాడారు. 'హైదరాబాద్‌లో పెట్రోలియం ఉత్పత్తులకు సంబంధించి టెర్మినల్‌ను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. మహబూబ్‌నగర్‌లో రూ.3,175 కోట్ల విలువైన జాతీయ రహదారి పనులకు వర్చువల్‌గా శ్రీకారం చుట్టనున్నారు. హఫీజ్‌పేట, జోగులాంబ రైల్వేస్టేషన్లను, కాజీపేట- విజయవాడ మధ్య మూడో రైల్వే లైన్‌ను ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో రూ.85 వేల కోట్ల రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. హైదరాబాద్-యాదగిరిగుట్ట ఎంఎంటీఎస్ పనులు ప్రారంభమయ్యాయి. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తున్నాం. 2030 నాటికి రూ.9 లక్షల కోట్ల విలువైన టెక్స్‌టైల్ ఉత్పత్తులను ఎగుమతి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## కుప్పం విమానాశ్రయానికి తొలగిని అడ్డంకులు

-మొదటిపేజీ తరువాయి

దీంతో ముందుగా ఏపీ హై కోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్టు కోసం సుమారు 150 ఎకరాల భూమిని సేకరించేందుకు చిత్తూరు జిల్లా కలెక్టర్ జారీ చేసిన నాలుగు నోటిఫికేషన్లు చట్టబద్ధమేనని సుప్రీంకోర్టు తేల్చింది. భూమి అనుకూలతపై సరైన ఆధారాలు లేవంటూ చక్రపాణి రెడ్డి, ఇతరులు చేసిన వాదనలను కోర్టు తిరస్కరించింది. ఈ కేసుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఇతర అనుబంధ పిటిషన్లు కూడా ముగిసినట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ ప్రాజెక్టుకు ఉన్న న్యాయపరమైన అన్ని అడ్డంకులు పూర్తిగా తొలగిపోయాయి. ఈ తీర్పుతో కుప్పం విమానాశ్రయ పనులు త్వరలోనే వేగవంతం కానున్నాయి. ఈ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదల, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల పెరుగుదల వంటి అంశాలకు ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది. కుప్పం విమానాశ్రయ నిర్మాణం పూర్తయితే దక్షిణ ఆంధ్రప్రదేశ్‌కు మెరుగైన ఎయిర్ కనెక్టివిటీ, సమీప ప్రాంతాల ఆర్థిక వృద్ధి, టూరిజం అభివృద్ధి వంటి ప్రయోజనాలు కలగనున్నాయి.

# రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిరంతరాయంగా కరెంట్ సరఫరా చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజాభవన్‌లో విద్యుత్ సరఫరా పై ఇంధన శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలో భానుడి భగభగలకు తోడు ఇళ్లు, కార్యాలయాల్లో ఏసీలు, కూలర్ల వాడకం విపరీతంగా పెరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. దీనికి వ్యవసాయ అవసరాలు కూడా తోడవడంతో గ్రిడ్‌పై ఒత్తిడి పెరుగుతోందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా విద్యుత్ మార్కెట్ పై ఒత్తిడి ఉన్నప్పటికీ, రాష్ట్ర అవసరాలకు ఏమాత్రం లోటు రాకుండా పవర్ ఎక్స్ఛేంజీల ద్వారా అదనపు విద్యుత్ కొనుగోళు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఆసుపత్రులు, తాగునీటి సరఫరా పథకాలు మరియు అత్యవసర సేవలకు విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, జల విద్యుత్ ఉత్పత్తిని సమర్థంగా నిర్వహించాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున, అన్ని విద్యుత్ సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వివరించారు. రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ స్థిరంగా ఉందని, ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు తగిన ఏర్పాట్లు చేశామని అధికారులు మంత్రికి హామీ ఇచ్చారు. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని, అన్ని వర్గాల వినియోగదారులకు నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాను కొనసాగించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ అగ్ర ప్రాధాన్యమని స్పష్టం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, క్షేత్రస్థాయి సిబ్బందిని నిరంతరం అప్రమత్తంగా ఉంచాలని ఆదేశించారు.

# కార్మిక చట్టాలను కాలరాస్తున్న బిజెపి

-మొదటిపేజీ తరువాయి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ వర్గాల ప్రయోజనాలే మిన్నగా భావిస్తున్నదని సిపిఐ జనగామ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రాజిరెడ్డి అన్నారు. కార్మికుల పట్ల బిజెపికి కనీస సానుభూతి కూడా లేకుండా పోయిందన్నారు. మేడే సందర్భంగా ఆయన కార్మికులకు అభినందనలు తెలిపారు. కోట్లాది మంది కార్మికుల వేతనాలపై, ఉపాధిపై, హక్కులపై దాడి చేస్తున్నది. లేబర్‌కోడ్ల ద్వారా జాతీయ కనీస వేతనం పేరిట రోజుకు రూ.178 కన్నా తక్కువ వేతనాలు ఇవ్వకూడదంటున్నది. ఇంతకంటే ఎక్కువ వేతనాలను ఏ యాజమాన్యం ఆచరణలో చెల్లించదు. 300 లోపు కార్మికులు పని చేసే సంస్థలను యాజమాన్యాల దయాదాక్షిణ్యాలకు వదిలేసింది. ఈ 300 కార్మికుల సంఖ్యను తమ ఇష్టానుసారం పెంచుకునే హక్కును రాష్ట్రాలకు కట్టబెట్టింది. రాష్ట్రాల్లో ఉన్న వివిధ సంక్షేమ బోర్డులను నిర్వీర్యం చేసి గుత్తాధిపత్యాన్ని కేంద్రం తన గుప్పెట్లోకి తీసుకున్నదని ఆరోపించారు. ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లొరుమెంట్ పేరుతో రెగ్యులర్ ఉద్యోగాలకు తిలోదకాలిచ్చే విధానాలను అమలు చేస్తున్నది. ఈ పేరిట అతి తక్కువ వేతనాలతో కార్మికులను దోపిడీ చేయడానికి కార్పొరేట్ యాజమాన్యాలకు బిజెపి ప్రభుత్వం మార్గం సుగమం చేస్తున్నదని మండిపడ్డారు వీటికి వ్యతిరేకంగా రాబోయే కాలంలో ఐక్య పోరాటాలు పెంచాల్సి ఉందన్నారు. సంఘటిత రంగ కార్మికులు సంక్షేమ పథకాలు, సమగ్ర చట్టం చేయాలని,ప్రభుత్వ పథకాల్లోని అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, నేషనల్ హెల్త్ మిషన్, సమగ్రశిక్ష, వెలుగు, ఉపాధి హామీ, 108, 104, ఆయుష్, తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ వంటి వివిధ పథకాల్లోని వారిని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ చేశారు. ఈ పథకాల్లోని ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు హెచ్.ఆర్ పాలసీ అమలు చేయాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల చేత రాష్ట్ర ప్రభుత్వం ఏళ్ల తరబడి పని చేయించుకోవడం శ్రమ దోపిడీ అని, అందర్నీ రెగ్యులర్ చేయాలని అన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని అన్నారు. కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సెక్యూరిటీ గార్డులకు కనీస వేతనం చెల్లించాలని అన్నారు. శ్రామిక మహిళల హక్కులు కాపాడాలని, మహిళలకు నెలసరి సెలవులు ఇవ్వాలని, పరిశ్రమల్లో ప్రమాదాలు నివారించి భద్రతా ప్రమాణాల మెరుగుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# నేనసలే మంచి వాడిని కాను

-మొదటిపేజీ తరువాయి

దాదాపు రెండు నెలలుగా కొనసాగుతున్న ఘర్షణను ముగించాలనే ఇరాన్ ప్రతిపాదనను అంగీకరించాలంటే తమ షరతులకు ఒప్పుకోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పష్టం చేశారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునే వరకు ఆ దేశంతో శాంతి ఒప్పందం కుదరదని ఆయన తెలిపారు. అప్పటివరకు ఇరాన్‌పై అమెరికా నౌకా దిగ్బంధనం కొనసాగు తుందని హెచ్చరించారు బుధవారం ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్.. ఇరాన్ యుద్ధం గురించి మాట్లాడారు. 'బాంబు దాడి కంటే దిగ్బంధనమే ఎక్కువ ప్రభావవంతంగా ఉంది. వారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారి పరిస్థితి మరింత దారుణంగా ఉండబోతోంది. వారు రాజీ పడాలనుకుంటున్నారు. నేను దిగ్బంధనాన్ని కొనసాగించడం వారికి ఇష్టం లేదు. ఎత్తివేయడం నాకు ఇష్టం లేదు. ఎందుకంటే వారు అణ్వాయుధాన్ని కలిగి ఉండడానికి వీల్లేదు' అని ట్రంప్ స్పష్టం చేశారు . కాగా, శాంతి ఒప్పందానికి అంగీకరించేలా ట్రంప్ చేస్తున్న బెదిరింపులపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అమెరికా మోసపూరిత ప్రణాళిక ఓడిపోతుందని, దిగ్బంధనం ద్వారా దేశంలో అంతర్గత కలహాలను సృష్టించాలనే ట్రంప్ ప్రణాళిక ఎన్నటికీ సఫలం కాదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ పేర్కొన్నారు. ఏదేమైనా అమెరికా-ఇరాన్ మధ్య ప్రస్తుతానికి శాంతి చర్చలు జరగడం లేదు. ఇదిలావుంటే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌ను మరోసారి తీవ్రంగా బెదిరించారు. నిలిచిపోయిన అణు కార్యక్రమం చర్చలపై ఇరాన్ త్వరగా తేల్చాలని, తెలివిగా వ్యవహరించాలని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో తుపాకితో ఉన్న ఫొటోను పోస్టు చేశారు. దీంతో ఇది నెట్టింట వైరల్ అయింది. యుద్ధం ముగిసిన తరువాతే అణు కార్యక్రమంపై చర్చలని ఇరాన్ తేల్చి చెప్పిన నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ట్రంప్ తన పోస్ట్‌లో, 'ఇరాన్ తమ పనిని సరిగ్గా చేయలేకపోతోంది. వారికి అణురహిత ఒప్పందంపై ఎలా సంతకం చేయాలో తెలియదు. వారు త్వరగా తెలివిగా వ్యవహరించాలి!' అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌తో పాటు, ట్రంప్ తన ఏఐ రూపొందించిన చిత్రాన్ని కూడా పంచుకున్నారు, అందులో ఆయన అసాల్ట్ రైఫిల్‌ను పట్టుకొని ఉండగా, వెనుక పర్వత ప్రాంతంలో బాంబులు పేలుతున్నాయి. ఆ చిత్రంపై 'నో మోర్ మిస్టర్ నైస్ గై- (ఇకపై మంచివాడిగా ఉండను!) అని బ్యానర్ ఉంది. అమెరికా-ఇరాన్ మధ్య ఉన్న సున్నితమైన కాల్పుల విరమణ ఒప్పందంపై అనిశ్చితి పెరుగు తున్న నేపథ్యంలో ట్రంప్ ఈ బెదిరింపులకు దిగడం గమనార్హం. ఇరాన్ ఓడ రేవులను దిగ్బంధి ంచాలని ట్రంప్ ఆదేశించారని వాల్ స్ట్రీట్ జర్నల్ బుధవారం నివేదించింది. ఈ కథనం ప్రకారం ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని వదులుకునేలా ఒత్తిడి తెచ్చేందుకు ఆ దేశ ఓడరేవులను సుదీర్ఘకాలం పాటు దిగ్బం ధించడానికి సిద్ధం కావాలని ట్రంప్ జాతీయ భద్రతా అధికారులను ఆదేశించారు. ఇరాన్ చిత్తశుద్ధితో చర్చలు జరపడం లేదని ట్రంప్ భావిస్తున్నారు. ఇరాన్ తన యురేనియం శుద్ధిని 20 ఏళ్ల పాటు నిలిపివేసేలా, ఆ తర్వాత కఠినమైన ఆంక్షలను అంగీకరించేలా బలవంతం చేయాలని ఆయన ఆశిస్తున్నారని ఆ కథనం తెలిపింది. అమెరికా తమ దేశ నౌకలను స్వాధీనం చేసుకోవడాన్ని ఇరాన్ సముద్రపు దొంగతనంగా అభివర్ణించింది. ఈ వివాదంపై ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్‌కు, భద్రతా మండలికి ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరవాని అధికారికం గా ఫిర్యాదు చేశారు. అమెరికా చర్యలు అంతర్జాతీయ వాణిజ్యంలో చట్టవిరుద్ధమైనవని ఆయన పేర్కొన్నారు.

## యువ పోలీసుల చేతుల్లోనే పోలీస్ శాఖ ప్రతిష్ట

-మొదటిపేజీ తరువాయి

పోలీస్ విభాగం పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత సిటిజన్స్‌కు ఫ్రెండ్లీ పోలీసింగ్ అవసరమన్నారు. సర్వీసులో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా, పదవీ విరమణ పొందిన శివధర్ రెడ్డికి నూతన డీజీపీగా నియామకమైన సీవీ ఆనంద్ అభినందనలు తెలిపారు. ఆయన ఉద్యోగ జీవితంలో ఎన్నో సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని పలు సంస్కరణలు తీసుకొచ్చారని ప్రశంసిచారు. తన సూచనలు, సలహాలు తీసుకునేందుకు తాను సిద్ధమేనని సీవీ ఆనంద్ తెలిపారు. 1970, 1980లో పోలీసుల పరిస్థితులు వేరని.. ఇప్పుడు పని చేస్తున్న పోలీస్ సిబ్బంది పరిస్థితులు వేరన్నారు. గతం కంటే ఇప్పుడున్న పోలీసింగ్‌లో చాలా మార్పులు వచ్చాయని అన్నారు. పోలీస్ విభాగం పీపుల్స్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత సిటిజన్స్‌కు ఫ్రెండ్లీ పోలీసింగ్ అవసరమన్నారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ నడిపించామని తెలిపారు. భవిష్యత్తుకు అనుగుణంగా పోలీస్ శాఖను సిద్ధం చేశామని చెప్పారు. 'నా స్వరాష్ట్రానికి నన్ను డీజీపీగా నియమించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు. సీఎం ఎన్నో కీలక బాధ్యతలు అప్పగించారు. నేను ఈ స్థాయికి రాడానికి కారణమైన నా గురువులకు ధన్యవాదాలు. యంగ్ పోలీస్ వల్ల పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలి. పోలీస్ పవర్ అంటే గౌరవంగా జీవించడం. సమష్టి కృషి వల్లే ఈ స్థాయిలో ఉన్నాను. నా కుటుంబసభ్యులకు ధన్యవాదాలు.

## బెంగాల్లో విజయం ముమ్మాటికీ టిఎంసిదే

-మొదటిపేజీ తరువాయి

'మా-మాటి-మానుష్' స్ఫూర్తితో టీఎంసీ ప్రభుత్వాన్ని తిరిగి తీసుకురావడానికి పశ్చిమ బెంగాల్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మమతా బెనర్జీ ఓ వీడియో సందేశం పోస్టు చేశారు.ఎన్నికల ఫలితం ఇప్పటికే తమ పార్టీకి అనుకూలంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తన పూర్తి యంత్రాంగాన్ని రంగంలోకి దించినా.. విజయం మాత్రం టీఎంసీదే అని తేల్చి చెప్పారు. మరోవైపు ఎగ్జిట్ పోల్స్ అంచనాలపైనా మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు. ఎగ్జిట్ పోల్ గణాంకాలను బీజేపీ కార్యాలయం నుంచే విడుదల చేశారంటూ ఆరోపణలు గుప్పించారు. తమ పార్టీ కార్యకర్తలు, నేతల్లో భయాందోళనలు సృష్టించేందుకు బీజేపీ సంఖ్యలను తారుమారు చేసిందని మండిపడ్డారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలతో తన మద్దతుదారుల మనోస్థైర్యాన్ని దెబ్బతీసేందుకు కుట్ర చేశారని ధ్వజమెత్తారు. రెండో దశ ఎన్నిక వేళ తన నియోజకవర్గం భవానీపూర్‌లో రాత్రంతా దాడులు జరిగాయని మమతా ఆరోపించారు. ఓట్ల లెక్కింపు నాడు పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని మమతా కోరారు. రాష్ట్ర ప్రజలంతా ఐక్యంగా ఉండి లెక్కింపును నిశితంగా గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో విజయం టీఎంసీదే అని మరోసారి స్పష్టం చేశారు మమతా బెనర్జీ. కాగా, బుధవారం సాయంత్రం పశ్చిమ బెంగాల్ ఎన్నికలు ముగిశాయి. దీంతో వెంటనే ఎగ్జిట్ పోల్స్ విడుదల అయ్యాయి.

## ఎక్సైజ్ సహకారంతోనే సిండికేట్ రాజ్యమా? తెలంగాణ మద్యం వ్యవస్థపై కఠిన ప్రశ్నలు!

భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 30(తెలంగాణ పత్రిక)

తెలంగాణలో మద్యం సిండికేట్ వ్యవహారం ఇప్పుడు మరింత తీవ్ర ఆరోపణల దశకు చేరుకుంది. ఇప్పటివరకు వ్యాపారుల గుంపుల వరకే పరిమితమైందనుకున్న ఈ దందా... ఇప్పుడు "ఎక్సైజ్ శాఖ సహకారంతో జరుగుతోందా?" అనే సందేహాలు తలెత్తే స్థాయికి చేరింది.ఇది సాధారణ ఆరోపణ కాదు. ఇది నేరుగా వ్యవస్థ నమ్మకాన్ని ప్రశ్నించే విషయం. నియంత్రించాల్సిన శాఖే... మౌనంగా ఉందా?ఎక్సైజ్ శాఖ బాధ్యత: లైసెన్స్ కేటాయింపు షాపుల పర్యవేక్షణ నిబంధనల అమలు అయితే నేలమీద వినిపిస్తున్న మాటలు ఏమిటి? సిండికేట్ ఒత్తిళ్లు ఉన్నా చర్యలు లేవు ఒకే గుంపు పలుచోట్ల ఆధిపత్యం సాధించినా స్పందన లేదుఇది కేవలం నిర్లక్ష్యమా?లేక సైలెంట్ అప్రూవల్సా?"తెలుసు... కానీ చూస్తూ ఉండడం"?సిండికేట్ వ్యవస్థ చిన్న విషయం కాదు. భారీ లావాదేవీలు బెనామీ ఒప్పందాలు మార్కెట్ కంట్రోల్ ఇవన్నీ జరుగుతుంటే... ఎక్సైజ్ అధికారులకు తెలియకుండా ఉండటం కష్టం తెలిసి కూడా చర్యలు తీసుకోకపోతే: అది సహకారంగా పరిగణించాలా? అనే ప్రశ్న తలెత్తుతోంది. వ్యవస్థలో లోపాలా... లేక ఉద్దేశపూర్వక మౌనం?మూడు అవకాశాలు కనిపిస్తున్నాయి: నిర్లక్ష్యం -- పర్యవేక్షణ లోపంసామర్థ్య లోపం -- సరైన యంత్రాంగం లేకపోవడం సహకారం -- పరోక్ష మద్దతుఈ మూడింటిలో ఏది నిజం? ప్రభుత్వం స్పష్టం చేయాల్సిందే. సిండికేట్‌కు "సేఫ్టీ కవర్"?గ్రౌండ్‌లో వినిపిస్తున్న ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి:అక్రమ ఒప్పందాలు జరిగే సమయంలో ఎలాంటి భయం లేకపోవడం తనిఖీలు కూడా "సెలెక్టివ్"గా జరుగుతున్నాయన్న విమర్శలు ఇది నిజమైతే... సిండికేట్‌కు ఒక రకంగా రక్షణ లభిస్తున్నట్టే. చట్టం ఒకరికి... ఇంకొకరికి వేరేలా?చిన్న వ్యాపారి చిన్న తప్పు చేసినా వెంటనే చర్యలు.కానీ పెద్ద గుంపులు మార్కెట్‌ను కంట్రోల్ చేస్తే? అదే కఠినత్వం కనిపిస్తుందా? లేక చట్టం కూడా ఎంపికగా అమలవుతుందా?ఈ అసమానతే వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తోంది.ప్రభావం -- ఎవరు నష్టపోతున్నారు? నిజాయితీగా లైసెన్స్ తీసుకున్న చిన్న వ్యాపారి స్వేచ్ఛగా పోటీ చేయాలనుకునే వ్యక్తి చివరకు వినియోగదారుడు సిండికేట్ + అధికార మౌనం నియంత్రణ కోల్పోయిన మార్కెట్ ఇక చేయాల్సింది ఏమిటి?ఇది కేవలం ఆరోపణలతో ఆగిపోకూడదు. ఎక్సైజ్ శాఖపై స్వతంత్ర విచారణ అధికారుల పాత్రపై స్పష్టమైన సమీక్ష లైసెన్స్ హోల్డర్ల నుంచి గోప్య ఫిర్యాదుల స్వీకరణ ప్రతి షాపుపై డిజిటల్ మానిటరింగ్"ఎవరైనా



తప్పు చేస్తే... వారు ఎవ్వరైనా సరే చర్య తప్పదు" అనే సందేశం ఇవ్వాలి. తెలంగాణ మద్యం వ్యవస్థ ఇప్పుడు కీలక మలుపులో ఉంది. సిండికేట్ దందా ఒక వైపు ఎక్సైజ్ శాఖపై అనుమానాలు మరో వైపుఈ రెండింటి మధ్య ప్రజల నమ్మకం చిక్కుకుంది. నియంత్రించాల్సిన వ్యవస్థే అనుమానాల కేంద్రంగా మారితే... ప్రజలు నమ్మేది ఎవరిని?"సిండికేట్ రాజ్యం ముగుస్తుందా... లేక అధికార మౌనంతో మరింత బలపడుతుందా?"ఇదే ఇప్పుడు అసలు ప్రశ్న.

## ప్రైవేట్ పాఠశాలల్లో 25% రిజర్వేషన్ అమలు చేయాలి

-బీఎస్పీ నేత కురిమెల్ల శంకర్ డిమాండ్

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక)

కొత్తగూడెం: ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘిస్తూ ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయంటూ బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నేత కురిమెల్ల శంకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జీఓ నెంబర్ 44 ప్రకారం ప్రభుత్వ అనుమతి పొందిన ప్రైవేట్ గుర్తింపు పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, అనాథ మరియు బలహీన వర్గాల పిల్లలకు 25 శాతం సీట్లను కేటాయించడం తప్పనిసరి అని ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం అనేక ప్రైవేట్ పాఠశాలలు ఈ నిబంధనలను పూర్తిగా పట్టించుకోకుండా, 100 శాతం సీట్లను తమ ఇష్టప్రకారం భర్తీ చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. దీంతో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత మరియు తప్పనిసరి విద్య హక్కు చట్టం (RTE) అమలు సరిగా జరగకపోవడం వల్ల సామాజిక న్యాయం దెబ్బతింటోందని శంకర్ పేర్కొన్నారు. ముఖ్యంగా పక్క ప్రాంతాల్లో నివసించే పేద కుటుంబాల పిల్లలకు విద్య అందుబాటులో ఉండాలంటే 25 శాతం రిజర్వేషన్ విధానం కచ్చితంగా అమలు కావాలని అన్నారు.ఈ నేపథ్యంలో విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి, జీఓ నెంబర్ 44ను పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘించే ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వారి గుర్తింపును రద్దు చేయాలని సూచించారు.అలాగే ఈ సమస్యపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే బీఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టేందుకు



వెనుకాడబోమని కురిమెల్ల శంకర్ హెచ్చరించారు. పేద, బలహీన వర్గాల పిల్లలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## స్కాలర్‌షిప్పు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదలకు టీఆర్ఎస్వీ ఆందోళన

-సిరిసిల్ల అమరవీరుల స్థూపం వద్ద నిరసన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక

బకాయిలో ఉన్న స్కాలర్షిప్పు, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆందోళనకు టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. విద్యార్థులకు అందాల్సిన స్కాలర్షిప్పు, ఫీజు రీయింబర్స్మెంట్ నెలల తరబడి పెండింగ్‌లో ఉంచడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు."పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో పెద్ద హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి, అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులను పూర్తిగా విస్మరించడం సిగ్గుచేటు" అని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 750 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఫీజు రీయింబర్స్మెంట్‌పై ఆధారపడి చదువుకుంటున్న పేద విద్యార్థులు ప్రస్తుతం పార్ట్‌టైం ఉద్యోగాలు చేస్తూ చదువును



కొనసాగించాల్సిన పరిస్థితి నెలకొనడం బాధాకరమని తెలిపారు. "విద్యను దూరం చేసే విధానాలను ప్రభుత్వం అమలు చేస్తోందనే అనుమానం వ్యక్తమవుతోంది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పాలనలో స్కాలర్షిప్పు, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు సమయానికి విడుదలయ్యాయని గుర్తు చేశారు. "విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడకుండా వెంటనే బకాయిలను విడుదల చేయాలి. లేనిపక్షంలో మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపడతాం" అని హెచ్చరించారు. అవసరమైతే మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలను అడ్డుకోవడానికైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి వినయ్ కుమార్, ముధం అనిల్ గౌడ్, ఎస్.కె. అజ్జు, సాదు శేఖర్, సామల హరీష్, బల్యాల ప్రవీణ్ శశి, ఎస్.కె. పాషా, రాజా తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

-ప్యాడీ క్లీనర్లు వినియోగించాలి
-సన్నరకాలు, ఆయిల్ పామ్ సాగు చేయాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతుల పంటలకు మద్దతు ధర లభిస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో తంగళ్లపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. ముందుగా ధాన్యం కుప్పలు, వసతులు పరిశీలించి.. పలు సూచనలు చేశారు. టార్పాలిన్లు, గన్ని సంచులు, నీటి వసతి, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఉన్నాయా అని ఆరా తీసి.. పరిశీలించారు. ఇప్పటిదాకా ఎంత ధాన్యం వచ్చింది? సన్న రకం వడ్లు వచ్చాయా? అని అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లుల కేటాయింపుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకు వచ్చే రైతులు ప్యాడీ క్లీనర్లు వినియోగించాలని





సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని, కేటాయించిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని రేషన్ షాప్‌లు, ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు సైతం సన్న బియ్యంతో సిద్ధం చేసిన భోజనం పెడుతున్నారని, సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇస్తుందని తెలిపారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ అందుబాటులోకి వచ్చిందని వివరించారు. ఆయిల్ పామ్ పంట దిగుబడి విక్రయానికి ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు. ఎన్నో లాభాలు ఉన్న సన్న రకం వడ్లు, ఆయిల్ పంటల సాగుకు రైతులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. పరిశీలనలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ విజయ్ ప్రకాశ్ రావు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శాలువ కపి సన్మానించిన పాలకవర్గం




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక

ఎల్లారెడ్డిపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అత్యుత్తమ ర్యాంకులు సాధించిన సందర్భంగా వారిని గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎలగందుల నర్సింలు, ఉప సర్పంచ్ బంధారపు బాల్రెడ్డి, పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించే శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఈవో తదితరులు పాల్గొన్నారు.

## బకాయిల విడుదలకు డిప్యూటీ సీఎం గ్రీన్ సిగ్నల్

-మాజీ సైనికులు, యుద్ధవితంతువులకు ఊరటనిచ్చే నిర్ణయం



రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 30, (తెలంగాణ పత్రిక)

తెలంగాణ సైనిక సంక్షేమ శాఖ నూతనంగా నియమితులైన డైరెక్టర్ బ్రిగేడియర్ యన్.ఆర్. బాబు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, మాజీ సైనికులకు సంబంధించిన పెండింగ్ ఆర్థిక అంశాలపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా రెండవ ప్రపంచ యుద్ధంలో సేవలందించిన మాజీ సైనికులకు రావలసిన ఆర్థిక సహాయం ఇంకా కొన్ని బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని తక్షణమే విడుదల చేయాలని బ్రిగేడియర్ యన్.ఆర్. బాబు కోరారు. అలాగే యుద్ధ వితంతువులకు, గ్యాలంటరీ అవార్డు గ్రహీతలకు ఇవ్వాల్సిన పారితోషికాన్ని కూడా త్వరితగతిన చెల్లించాలని ఉప ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.ఈ అంశాలపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెంటనే సంబంధిత శాఖలకు నిధులు విడుదల చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయాలకు రావలసిన బకాయిలను కూడా విడుదల చేయాలని కోరగా, దానిపైనా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.మాజీ సైనికుల సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయడానికి తెలంగాణలో ప్రత్యేకంగా మాజీ సైనిక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, సైనిక సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న అధికారుల పోస్టులను భర్తీ చేసేందుకు ఆర్థిక శాఖ అనుమతులు మంజూరు చేయాలని కూడా డైరెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఆర్థిక పరమైన అన్ని అంశాల్లో ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో బ్రిగేడియర్ యన్.ఆర్. బాబు ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో రంగారెడ్డి, హైదరాబాద్ ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి శ్రీనేష్ కుమార్ నోరి కూడా పాల్గొన్నారు. మాజీ సైనికులు, యుద్ధ వితంతువులకు ఇది పెద్ద ఊరటనిచ్చే నిర్ణయంగా భావిస్తున్నారు.

## ఎత్తొండ విద్యుత్ ఉపకేంద్రం సాంకేతిక పరీక్ష పరిశీలన

-టీజీ ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 30.

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలోని బోధన్ డివిజన్ నూతనంగా నిర్మించిన ప్రారంభానికి సిద్ధంగా ఉన్నటువంటి 33/11 కేవీ విద్యుత్ కేంద్రాన్ని సాంకేతికంగా పరీక్ష , పరిశీలన చేశారు. సాంకేతిక పరీక్ష జిల్లా ఎస్ఈ. పివి రాజేశ్వరరావు నిర్వహించారు. సాంకేతికంగా ఎలాంటి అవాంతరాలు లేవని నిర్ధారించుకొని సాంకేతికంగా చార్జి చేశారు. ఈ సందర్భంగా ఎస్.సి. మాట్లాడుతూ..... ఈ ప్రాంత విద్యుత్ వినియోగదారులకు, వ్యవసాయదారులకు నాణ్యమైన విద్యుత్తును అందచేయడానికి అనుగుణంగా ఈ విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఈ. ఆపరేషన్ బోధన్ మమ్మద్ ముక్తార్ డి.ఈ.ఎం. ఆర్.టి కన్స్ట్రక్షన్ డి. వెంకటరమణ ఏ.డి.ఈ. కన్స్ట్రక్షన్ తోట రాజశేఖర్ ఏడిఈ ఆపరేషన్ నవీన్ రెడ్డి కన్స్ట్రక్షన్ బోధన్ సుమిత ఏఈ ఆపరేషన్ బుజ్జి బాబు ఏఈ ప్రొటెక్షన్ భవిత స్థానిక సీనియర్ లైన్స్మెక్టర్ శివప్రసాద్ ఎమ్మార్పీ స్థానిక విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు, ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎంపీడీవో



ఇల్లంతకుంట ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట, మండలంలోని జంగంరెడ్డిపల్లిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ఎంపీడీవో శశికళ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలు వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పండుగ సునీత, తిరుపతి, పంచాయతీ కార్యదర్శి మధు, టీఏ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ రమ, వార్డు సభ్యులు వెంకన్న, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థిని హానికి ఘన సన్మానం

ఇల్లంతకుంట, ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక




రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని మందాడి హని ప్రతిభ కనబరిచి సొసైటీ స్థాయిలో రెండో ర్యాంకు సాధించింది. ఈ విజయాన్ని గుర్తిస్తూ బుధవారం హైదరాబాద్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థ కార్యాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గురుకుల విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. హని సాధించిన విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శమని అభినందించారు. హని సాధించిన విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## మేడేను విజయవంతం చేయండి



రాజేంద్రనగర్ ప్రతినిధి ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక.

భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మే డే ను విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నర్రగిరి కార్మికులకు పిలుపునిచ్చారు. గురువారం నాడు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 141 వ మేడేను శంషాబాద్ మండలంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పాల్గొంటారని గిరి తెలిపారు. సమావేశంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి జిలకర రాజు అధ్యక్షుడు నరేష్ నాయక్ మండల నాయకుడు శ్రీను పాల్గొన్నారు.

## అధ్వానంగా మారిన రాళ్లగూడ - శంషాబాద్ రోడ్డు

రాజేంద్రనగర్ ప్రతినిధి ఏప్రిల్ 29 తెలంగాణ పత్రిక.



శంషాబాద్ బస్ స్టాప్ నుండి రాళ్లగూడ రోడ్డు మరీ అధ్వానంగా మారింది. ఒకే రోజు హడావిడి చేసి రోడ్డుకు ఇరువైపులా కూల్చివేతల చేపట్టి తిరిగి ఎటువంటి రోడ్డు మరమ్మతులు చేయకపోవడంతో అటువైపుగా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడినప్పుడు ఈ రోడ్డు మరీ అధ్వానంగా మారిపోయి వాహనదారులకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి . రాళ్లగూడ వద్ద కొద్ది దూరం కంకర వేసి వదిలేయడంతో వర్షం పడి ఆ రోడ్డు గుంతల మయమైంది. అటువైపు వెళ్లే వాహనదారులకు గుంతలు స్వాగతం పలుకుతున్నాయి. భారీ వాహనాలు వెళితే అంతా పొగమయమైపోయి రోడ్డు కనిపించని పరిస్థితి ఏర్పడుతుంది. నిత్యం వేల సంఖ్యలో వాహన రాకపోకలు సాగిస్తుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓవైపు దుమ్ము మరోవైపు గుంతలు అటువైపు వెళ్లాలంటే ప్రజలు జంకు కునే పరిస్థితి ఏర్పడింది. అధికారులు వెంటనే స్పందించి రోడ్డు పనులను వేగవంతం చేసి రోడ్డును పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# విద్యార్థులను అభినందించిన ఎస్సై శివకుమార్





చండూరు తెలంగాణ పత్రిక ఏప్రిల్ 30

చండూరు పదో తరగతి ఫలితాల్లో చండూరు మున్సిపాలిటీకి చెందిన గాంధీజీ విద్యాసంస్థలు ప్రభంజనం సృష్టించాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో ఈ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మండల స్థాయిలోనే మేటిగా నిలిచారు. విద్యార్థులను ఎస్సై శివకుమార్ అభినందించినారు. పరీక్షకు హాజరైన 93 మందికి 93 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి, నూరు శాతం (100%) ఫలితాలతో పాఠశాల చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారు. మండల ప్రథమ ర్యాంకుతో పాటు అగ్రశ్రేణి మార్కులను కైవసం చేసుకుని విద్యా రంగంలో తమ ఆధిపత్యాన్ని చాటుకున్నారు. విజేతల్లో కె. దీక్షిత (588) మార్కులతో మండల టాపర్‌గా నిలవగా, ఎస్. అక్షర (580), కె. దివ్య (579), టి. జయశ్రీ (575), ఏ. శిరీష (573), ఏ. ఐశ్వర్య (572), మరియు ఎన్. కుమారస్వామి (571) అత్యుత్తమ మార్కులతో మెరిశారు. ఈ ఘన విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, కరస్పాండెంట్ డాక్టర్,కోడి శ్రీనివాసులు, మాట్లాడుతూ.. విద్యార్థుల అంకితభావం, తల్లిదండ్రుల నమ్మకం మరియు ఉపాధ్యాయ బృందం పడ్డ కష్టమే ఈ విజయానికి పునాది అని కొనియాడారు. మార్కులతో పాటు క్రమశిక్షణకు తమ విద్యాసంస్థలు మారుపేరుగా నిలుస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సరికొండ వెంకన్న, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు

-బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

-తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

తెలంగాణ పత్రిక, సూర్యాపేట, ఏప్రిల్ 30





అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తుందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు గురువారం సూర్యాపేట మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై దాసరి ప్రశాంత్, బొడ్డు జానయ్య గృహ ప్రవేశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ల పేరిట ప్రచారం చేసుకున్నారే తప్ప ఏ ఒక్క నిరుపేదకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఒక్క హామీని అమలు చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షలు రూపాయలు అందించడం జరుగుతుందని, నిరుపేదలకు ఎంతగానో ఇందిరమ్మ ఇల్లు ఉపయోగపడుతున్నాయ అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు ఎంతగానో కృషి చేస్తుందన్నారు. టేకుమట్ల గ్రామంలో 81 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా 70 ఇండ్లు స్లాబ్ లెవల్ లో ఉన్నాయని, రెండు గృహప్రవేశాలు జరిగాయని తెలిపారు. అనంతరం గ్రామంలో 40 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన సిసి, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచ్ గట్టు జ్యోతి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షఫి ఉల్లా, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శి నరసింహ రావు, ఉపసర్పంచ్ శివాజీ, కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, జ్యోతి కర్ణాకర్, బైరబోయిన శ్రీను, వల్దస్ దేవేందర్, పోలగాని కృష్ణ, వార్డు సభ్యులు దాసరి శ్రీను, చింతలచెరి ఆనంద్, కాంపాటి రమేష్, బొడ్డు రాంబాబు, కల్లెపల్లి పరుశురాములు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో ఖర్చులను తగ్గించుకొని అధిక దిగుబడులు పొందవచ్చు





-శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ శ్రవణ్......

-ముఖ్య అతిథులుగా పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్

నర్సంపేట ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో భాగంగా నర్సంపేట మండలం ద్వారక పేట పస్సునూరు లో ప్రాంతీయ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు సంయుక్తంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అనుబంధంతో రైతులకి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మొదటగా శాస్త్రవేత్తలు రైతులకి ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలను వివరించారు. రైతులు తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించడం, అవసరం మేరకు రసాయనాలను వినియోగించి నేల ఆరోగ్యం కాపాడడం, పంట మార్పిడిని పాటించి సుస్థిర ఆదాయాన్ని పొందడం, సాగు నీటిని ఆదా చేయడం, మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలను పండించి అధికాఅదాయాన్ని ఆర్జించడం, సేంద్రియ పద్ధతులను పాటించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఆస్వాదించడం వంటి అంశాలని చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గంధం నరేందర్ పాల్గొని మాట్లాడుతూ విశ్వవిద్యాలయం వారు ఏర్పాటు చేసిన ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం గ్రామ రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విశ్వవిద్యాలయం వారు రూపొందించిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు ఆవలంబిస్తూ సాగు ఖర్చులను తగ్గించుకొని అధిక దిగుబడులు పొందాలని తెలియజేశారు. వానకాలానికి అనువైన వరి రకాలైన కూనారం 1638, వరంగల్ సిద్ధి, రాజేంద్రనగర్ నుంచి విడుదలైన ఆర్ఎన్ఆర్ 15048 రకాల గురించి తెలియజేశారు. ఎండు తెగులు తట్టుకొనే రకాలు తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి కృష్ణ కుమార్ మాట్లాడుతూ నేల ఆరోగ్య పరిరక్షణ గురించి వివరిస్తూ అధిక రసానిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సేంద్రియ ఎరువుల వాడకం వలన పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి నేలలో కర్బన శాతం పెరుగుతుందని తెలియజేశారు వరికి ముందు పచ్చి రొట్ట ఎరువులు సాగు చేసి భూమిలో కలియదున్నడం వల్ల పంటలో వేసే యూరియా శాతాన్ని తగ్గించుకోవచ్చని అన్నారు , భూసార పరీక్షల ఆవశ్యకత భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వేయడం యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. కూరగాయలలో తెగుళ్ల అలాగే చీడపీడల సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి తెలియజేశారు. అదేవిధంగా రైతులకు అందుబాటులో ఉన్న వివిధ సమాచార సాధనాలైన ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం యూట్యూబ్ ఛానల్, వ్యవసాయ మాసపత్రిక కిసాన్ సారథి ద్వారా రైతులకు అందిస్తున్న సమాచార సేవలను గురించి రైతులకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అశోక్ , ఉద్యానవన అధికారి ఏ జ్యోతి , విస్తరణ అధికారి అభ్యుదయ, రైతులు తోట అశోక్, చీర వేణు, నరసింహ, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు,

## వీణవంకలో వైభవంగా సాగిన లక్ష మల్లెల పుష్పార్చన, కుంకుమార్చన..

-ఆలయ అర్చకులు సతీష్ కుమార ఆచార్య...

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 30 ( తెలంగాణ పత్రిక ).

వీణవంక మండల కేంద్రంలో జరుగుతున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఎంతో వైభవంగా మహిళా భక్తులు సంతోష సంబరాలతో, స్వామివార్లకు మల్లెలతో లక్ష పుష్పార్చన చేయడం జరిగింది. అనంతరం మహిళలు పెద్ద ఎత్తున మధ్యాహ్నం ప్రాంగణంలో కుంకుమార్చన కార్యక్రమాన్ని, వేద బ్రాహ్మణుల అనుగ్రహ సిద్ధితో, మంత్రోచ్ఛారణతో, గోత్రనామాలతో, శ్రీ లక్ష్మి అలివేలు మంగ వెంకటేశ్వర స్వామి సన్నిధానంలో కుంకుమార్చనతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అనంతరం స్వామివారికి మహిళా భక్తులు ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల దాహార్తి తీర్చేందుకు ఆలయ ప్రాంగణంలో శ్రీపతి శ్రీనివాస్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.




# కన్నుల పండువగా శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం

ఆత్మకూర్ ఏప్రిల్ 30,( తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో అధ్యయన బ్రహ్మోత్సవాల్లో భాగంగా రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తి పరవశ వాతావరణంలో కన్నుల పండుగగా జరిగింది. ఉదయం నుంచే ఆలయం పరిసరాలు భక్తులతో ఆధ్యాత్మిక సందడితో కళకళలాడాయి. ఈ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు ఆరుట్ల మాధవమూర్తి నేతృత్వంలో వేద పండితులు దంగరి శ్రీరామాచార్యులు, కప్పి స్వామి, ఆదిశేష స్వామి శాస్త్రోక్తంగా నిర్వహించారు. మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమం ప్రతి దశలో భక్తులను ఆకట్టుకుంది. కాగా గురువారం ప్రబోధకి ప్రారంభమై పూర్ణాహుతి,



బలిహరణం, శ్రీచక్ర స్నానం, పుష్పయాగం, ద్వాదశ ఆరాధన వంటి విశిష్ట పూజలతో కొనసాగాయి. ఈ పూజలు అన్నీ శ్రద్ధాభక్తులతో నిర్వహించబడగా, ఆలయ ప్రాంగణం అంతా వేద మంత్రాల నాదంతో మారుమోగింది. కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో అద్భుతంగా అలంకరించారు. స్వామివారి కళ్యాణ వేడుకలో పాల్గొన్న భక్తులు దివ్య కటాక్షం పొందుతూ



ఆనందభరితులయ్యారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# ఆమిటి ఇండియా లో చేరండి... ఖర్చు ఆదా చేయండి... ఆనందంగా జీవించండి..





-ఆమిటి ఇండియా బ్రాంచ్ చైర్మన్ ఎడ్ల ఉప్పల్ రెడ్డి...

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 30 ( తెలంగాణ ప్రతినిధి).

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో ఆమిటి ఇండియా కంపెనీ ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ బైక్ షోరూం ను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కంపెనీ చైర్మన్ ఎడ్ల ఉప్పల్ రెడ్డితో కలిసి బుధవారం రిబ్బన్ కట్ చేసి, టెంకాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈనాటి పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా.. కాలుష్య నివారణకు ఎలక్ట్రానిక్ బైకులు అవసరమని, కలుషిత వాతావరణానికి నివారణగా, గృహానికి కావాల్సిన ప్రోడక్టు గ్రామాల్లో సైతం అందుబాటులో దొరకడం ఆమిటి కంపెనీ అద్భుత ఆవిష్కరణమని, ఆమిటి కంపెనీలో చేరండి.. ఖర్చును ఆదా చేసుకోండని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఉయ్యాల రాణి- రాజు, వార్డు సభ్యుడు నాగరాజు, షాప్ నిర్వాహకులు కట్కోజుల సంపత్, కంపెనీ ఎండి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ అడిగొప్పుల సత్యనారాయణ, వీణవంక శివాలయ చైర్మన్ రామిడి శ్రీధర్, నీల జంపయ్య, కంపెనీ ప్రతినిధి సురేష్, కంపెనీ సభ్యులు, పోతుల సురేష్, పోతుల తరుణ్ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్‌వాడీకేంద్రంలోగ్రాడ్యుయేషన్ డే





పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 30 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా రామగుండం జనగామ సెక్టార్ పరిధిలోని 38 వ డివిజన్ వినోభనగర్ రాంనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ నెలకంటి రాము పాల్గొని మాట్లాడారు. పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు తప్పకుండా పంపించాలని తల్లిదండ్రులను కోరారు. అంగన్వాడి కేంద్రాలలో పంపిణీ చేసే పౌష్టికాహారాన్ని బాలింతలు గర్భిణీలు ఐదు సంవత్సరాలలోపు బాల బాలికలు ఈ పౌష్టికాహారాన్ని వినియోగించుకోవలసిందిగా సూచించారు. అదేవిధంగా మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలని టీచర్లను ఆదేశించారు. గర్భిణీలు, తల్లులు పిల్లలు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పిల్లలు పుట్టిన వెంటనే ముర్రుపాలు త్రాగిస్తే రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పిల్లల ఎదుగుదలకు అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రీ-స్కూల్ విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా చిన్నారులు ప్రత్యేక దుస్తులు ధరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సరస్వతి అంగన్‌వాడీ టీచర్లు యం తిరుమల పీ స్వప్న ఆయాలు రాజేశ్వరి సునీత తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 5 నుండి ప్రారంభం

-ఫెయిలైన విద్యార్థులు గడువు లోపు ఫీజు చెల్లించి దరఖాస్తులు సమర్పించాలి

-జిల్లా విద్యాశాఖాధికారి జి. శారద

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 30 ( తెలంగాణ పత్రిక )

పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 5 నుండి ప్రారంభం కానున్నట్లు జిల్లా విద్యా శాఖాధికారి ధికారి జి. శారద గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పదవ తరగతి మార్చి 2026 పరీక్షల ఫలితాల అనంతరం ఫెయిలైన విద్యార్థుల కోసం నిర్వహించబడే ఎస్ ఎస్ సీ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 5 నుండి జూన్ 12, 2026 వరకు ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు నిర్వహించబడతాయని, పరీక్షల నిర్వహణకు సమయం పరిమితంగా ఉన్నందున రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ ఫలితాలను వేచి చూడకుండా అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించబడతాయని, మార్చి 2026 ఎస్ ఎస్ సి పరీక్షల్లో ఫెయిల్ అయినవారు, అలాగే 2015 సీ సీ ఈ ప్యాటర్న్‌లో ఫెయిల్ అయిన అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరు కావచ్చని తెలిపారు. అభ్యర్థులు తమ పరీక్ష ఫీజును సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా ఆన్లైన్ (Cyber Treasury) ద్వారా చెల్లించాలని సూచించారు. పరీక్ష ఫీజు చెల్లింపు ప్రక్రియ ఏప్రిల్ 30 నుండి ప్రారంభమై మే 14వరకు కొనసాగుతుందని తెలిపారు. హెడ్ మాస్టర్లు ఈ -ఎన్ ఆర్ ను మే 15లోపు జిల్లా విద్యాశాఖ అధికారి కి సమర్పించాల్సి ఉంటుందని, జిల్లా విద్యాధికారులు ఎన్ ఆర్ ను మే 16లోపు ప్రభుత్వ పరీక్షల కార్యాలయానికి ఆన్లైన్ ద్వారా పంపించాలని పేర్కొన్నారు. ఆలస్య రుసుము రూపాయలు 50తో సంబంధిత సబ్జెక్టు పరీక్ష ప్రారంభానికి 2 రోజుల ముందు వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని, అభ్యర్థులు గడువులను కచ్చితంగా పాటించి సమయానికి ఫీజు చెల్లించి దరఖాస్తులు సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# గీతా విద్యాలయం విజయకేతనం పదో తరగతి పరీక్షలు

చండూరు తెలంగాణ పత్రిక ఏప్రిల్ 30

తెలంగాణ ప్రభుత్వం వెలువరించిన పదవ తరగతి ఫలితాల్లో స్థానిక గీతా విద్యాలయము పాఠశాలలో వీ మాధురి 575 మార్కులతో 600 గాను పాఠశాల మొదటి స్థానాన్ని, S జ్యోత్స్న 574 మార్కులతో రెండవ స్థానాన్ని , 572 మార్కులతో S ధరణి, 571 మార్కులతో B ఐశ్వర్య వరుసగా మూడు నాలుగు స్థానాలతో అత్యుత్తమ ఫలితాలు పాఠశాలకు తీసుకురావడం జరిగింది. అదేవిధంగా ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ పోలోజు నరసింహాచారి,సన్మానిస్తూ మంచి ఫలితాలను సాధించడం తోపాటు 500 మార్కుల పైగా 39 మంది విద్యార్థులు సాధించినందుకు వారిని



అభినందించి పాఠశాల ఆవరణలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పల్లె యాదయ్య , బొల్లం సత్తయ్య పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పోలోజు కిరణ్ కుమార్,రాజు, శౌకత్ అలీ,స్వామి, ఆంజనేయులు, స్వామి,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# విద్యుత్ షాక్ తగిలి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ రైతు మృతి

వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక):



విద్యుత్ షాక్ తగిలి చికిత్స పొందుతూ రైతు మృతి చెందిన సంఘటన వెల్దుర్తి మండల పరిధిలోని కుక్కునూరు గ్రామంలోని గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు గ్యారెల్ల పోచయ్య 50 ఈనెల 27న తన వ్యవసాయ పొలం వద్ద బోరు మోటర్ పనిచేయకపోవడంతో ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ సరఫరా కోసం ప్రయత్నాలు చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి. గాయపడిన ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ గురువారం ఆయన మృతి చెందారు. మృతుడికి భార్య పోచమ్మ, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. వారి వివాహాలు ఇంతకుముందే జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. రైతు పోచయ్య మృతితో గ్రామంలో విషాదం నెలకొంది.

# అనంతపల్లి లో పొలాల్లో మంటలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్30, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో గురువారం రోజు మధ్యాహ్నం సుమారు 2:30 గంటల సమయంలో పొలాల్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఎండ తీవ్రత, పొడి గడ్డి కారణంగా మంటలు వేగంగా వ్యాపించాయి. స్థానిక రైతులు, గ్రామస్తులతో పాటు బోయినపల్లి మండల కాంగ్రెస్ కార్యదర్శి అల్వాల ధర్మయ్య రాములు రాజయ్య లచ్చయ్య ఉమ్మరెడ్డి నాయిని హనుమంతరెడ్డి కనకయ్యలు వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. సమయానికి స్పందించడంతో మంటలు మరింత వ్యాపించకుండా అరికట్టగలిగారు.

## 10 వ తరగతి స్టేట్ 2nd ర్యాంక్ విద్యార్థిని అభినందించిన మాజీమంత్రి , సూర్యాపేట శాసనసభ్యులు గుంత కండ్ల జగదీష్ రెడ్డి

తెలంగాణ పత్రిక సూర్యాపేట ఏప్రిల్ 30



తెలంగాణ పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే రెండో ర్యాంకు సాధించిన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్తె, సూర్యాపేట జయ స్కూల్ విద్యార్థిని రిత్విక ను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి. సూర్యాపేట ఎడ్యుకేషన్ హబ్గా ఎంతో అభివృద్ధి చెందిందని హైదరాబాద్కు దీటుగా టెన్త్ ఇంటర్ విద్యార్థులు సూర్యాపేట నుండి రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడంలో ముందుంటున్నారని గుర్తు చేశారు. విద్యా వ్యవస్థలో సూర్యాపేట పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు.

# పదిలో ప్రతిభ చూపిన విద్యార్థికి సన్మానం



ఇల్లంతకుంట, ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక

పదో తరగతి ఫలితాల్లో 564 మార్కులు సాధించి ప్రతిభ చాటిన ఆరేపల్లి గ్రామ విద్యార్థి చెలుకల చంద్రశేఖర్‌రెడ్డిని గ్రామ సర్పంచ్ మరిజ మోహన్‌రావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు.దఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని, విద్య కోసం తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూమిరెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, నాయకులు కిషన్, లచ్చిరెడ్డి, బుర్ర రాములు, స్వామి చరణ్‌గౌడ్, సురేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మల్లయ్య, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ వేణుగోపాల స్వామి జాతర

ఆత్మకూర్: ఏప్రిల్ 30 ,(తెలంగాణ పత్రిక)



ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం స్వామివారి జాతర ఘనంగా నిర్వహించబడనుంది. గత ఆరు రోజులుగా కొనసాగుతున్న ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఈ జాతర ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. ఈ సందర్భంగా భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చే అవకాశం ఉంది. సంప్రదాయబద్ధంగా బండ్ల తిరుగుట వంటి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. స్వామివారి కృపాకటాక్షాలు పొందేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని ఆలయ అర్చకులు ఆరుట్ల మాధవమూర్తి కోరారు.

## ఏరియా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 30

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో వి కే సి ఎం ప్రాజెక్టు ప్రభావిత పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా గౌతంపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరంలో వైద్య నిపుణులు గ్రామ ప్రజలకు రక్తపోటు ( బిపి), మధుమేహం ( షుగర్) వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులు అందజేశారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. సింగరేణి సంస్థ ప్రజల ఆరోగ్య సంక్షేమానికి కట్టుబడి ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా హెల్త్ ఆఫీసర్ లలిత కుమారి మాట్లాడుతూ, గ్రామ ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపించి, ఇలాంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. వికే సీఎం ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహా రావు మాట్లాడుతూ, ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ లలిత కుమారి వికే సీఎం ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహా రావు గౌతంపూర్ గ్రామ సర్పంచ్ సపవాట్ కళ్యాణి, గ్రామ కార్యదర్శి శర్మిల వెల్ఫేర్ ఆఫీసర్ విక్టర్ ఏఐటీయూసీ నాయకులు ఎం.ఆర్.కే ప్రసాద్ ఐ ఎన్ టి యు సి నాయకులు గోపు కుమార్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల్లో న్యాయ అవగాహన పెంపుకు న్యాయ విజ్ఞాన సదస్సు

-ప్రజల్లో చైతన్యం అవసరం
-ఆడెపు వేణు, లోక్ అదాలత్ సభ్యులు




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక

ప్రజలకు న్యాయంపై అవగాహన పెంపొందించి, అందరికీ సులభంగా న్యాయం అందించాలనే లక్ష్యంతో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాది శ్రీ. ఆడెపు వేణు అన్నారు.గురువారం వీర్నపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి పి.నీరజ ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి, DLSA పి.లక్ష్మణాచారి సమన్వయంతో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయ అవగాహన ప్రతి పౌరుడికి అత్యవసరమని, చట్టాల గురించి తెలిసి ఉంటేనే వ్యక్తి తన హక్కులను రక్షించుకోగలడని తెలిపారు. సమాజంలో బలహీన వర్గాలు, మహిళలు, పిల్లలు, వృద్ధులు తమ హక్కులను వినియోగించుకునేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని వివరించారు. ఈ సదస్సులో లోక్ అదాలత్ సభ్యులు గుర్రం ఆంజనేయులు, న్యాయవాదులు తవుటు మధుసూదన్, గ్రామ సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న, ఉప సర్పంచ్ జక్కు నరేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు





-రైతుల పక్షపాతి రేవంత్ రెడ్డి సర్కార్.
-ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 30 ( తెలంగాణ పత్రిక )

ఎలిగేడు మండలంలోని ధుర్షనిమియాపేట, సుల్తాన్పూర్, ముప్పిరితోట, ర్యాకలదేవుపల్లి గ్రామాల్లో గురువారం రోజున సింగిల్ విండో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లపాటు రైతులు కొనుగోలు కేంద్రాలలో అష్ట కష్టాలు పడ్డారని, ఇప్పుడు అన్నదాతకు ఏ చిన్న ఇబ్బంది రాకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటున్నామని ఈ ప్రభుత్వంలో రైతులకు అందుతున్న సౌకర్యాలపై ఒక్క సారి ఆలోచన చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని, పెద్దపల్లి నియోజకవర్గంలో తాను సైతం రైతులకు ధాన్యానికి గింజ కటింగ్ లేకుండా చేస్తూ రైతుల కోసమే నిరంతరం పాటు పడుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భిక్కనూర్ వాసి రాష్ట్రస్థాయి 6వ ర్యాంకు షర్మిష్ట ఘనత

-అక్షర వారసత్వం- అద్భుత ఫలితం తాటిపాముల షర్మిష్ట
-రిటైర్డ్ మండల విద్యాధికారి తాటిపాముల నాగభూషణం గౌడ్ మనమరాలు

భిక్కనూరు ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



ఇటీవల విడుదలైన పదోతరగతి ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన తాటిపాముల షర్మిష్ట అద్భుత ప్రతిభ కనబరిచి గ్రామ కీర్తిని దిశదిశలా చాటింది,వారి కుటుంబానికి విద్యారంగంలో విడదీయలేని అనుబంధం ఉంది, షర్మిష్ఠ తాతయ్య ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఎన్.సి.సి ట్రైనింగ్, మండల విద్యాధికారి తాటిపాముల నాగభూషణం గౌడ్ దాదాపు 35 సంవత్సరాల పాటు ప్రభుత్వ ఉపాధ్యాయునిగా నిరంతర సేవలు అందించి,రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయునిగా,జిల్లా ఉత్తమ మండల విద్యాధికారిగా పురస్కారాన్ని అందుకున్న ఘనత వారి తాతయ్యకు సాధ్యమైంది,తాతయ్య నిర్దేశం వారి కుటుంబానికి కాకుండా భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో చదివిన ప్రతి విద్యార్థికి ఒక గురువుగా దిశ నిర్దేశం చూపిన దేవునిగా వారి సేవలు మండల కేంద్రంలోని ప్రతి విద్యార్థికి మార్గ నిర్దేశం అందించడంలో వారి పాత్ర కీలకం, వారి వద్ద విద్యను అభ్యసించిన వారు ప్రజాప్రస్థానంలో శాసనసభ్యునిగా,ఐపీఎస్ క్యాడర్ లో ఉన్నత స్థాయిలో ఉద్యోగ వృత్తిలో కొనసాగుతున్నారు, ఈవిధంగా వారి విద్యార్థులు ఒక ఉపాధ్యాయునిగా, మండల విద్యుత్ ఏఈగా, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా వివిధ ప్రభుత్వ శాఖలలో కొనసాగుతున్నారు, ఈవిధంగా వారి కుటుంబంలో వారి మనవరాలుకు తాతయ్య మార్గ నిర్దేశంతో పాటు, వారితండ్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యాపారవేత్త, తాటిపాముల విజయ్ కుమార్ గౌడ్-సౌజన్య దంపతుల కుమార్తె షర్మిష్ట, హైదరాబాద్ లోని నారాయణ ఒలంపియాడ్ హైస్కూల్ లో 592/600 మార్కులు సాధించి, రాష్ట్రస్థాయిలో 6వ ర్యాంకు సాధించి తనసత్తా చాటింది, ఈసందర్భంగా షర్మిష్ట తన ఆనందాన్ని పంచుకుంటూ.. ఈ విజయ వెనుక తన తండ్రి విజయకుమార్ గౌడ్ ప్రోత్సాహంతో తండ్రి వ్యాపార రంగంలో స్థిరపడినప్పటికీ తన చదువు విషయంలో ఎక్కడ రాజీ పడకుండా నిరంతరం కృషి చేస్తూ,అదే విధంగా తన తల్లి సౌజన్య ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కావడంతో ఇంట్లోనే విద్యా విధానం లభించిందని ఆమె మార్గదర్శకత్వం తనకు ఎంతో తోడ్పడిందని వివరించింది, అదేవిధంగా నర్సరీ నుండి పదవ తరగతి వరకు తనకు విద్యాబుద్ధులు నేర్పిన ప్రతి గురువుకు ఆమె పేరుపేరునా ధన్యవాదాలు తెలిపింది, ఈసందర్భంగా షర్మిష్ట విజయం పట్ల తల్లిదండ్రులు తాతయ్య నానమ్మ సంతోషాన్ని వ్యక్తం చేశారు,వారి విజయం పట్ల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల ప్రజలు ఆనందని వ్యక్తపరిచారు, అదే విధంగా భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని మండల ప్రజలు ఆకాంక్షించారు.

# వివాహ వేడుకకు హాజరై అల్లం వారి కానుకను అందజేసిన





-కాంగ్రెస్ పార్టీ నాయకులు
-అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి ఆశీస్సులు,రెండు వివాహ వేడుకల్లో నూతన దంపతులకు ఆశీర్వాదం

పరకాల/గీసుకొండ/ ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక

సామాజిక సేవలో ముందుండే ప్రముఖ నాయకులు అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి తరఫున రెండు వివాహ వేడుకల్లో నూతన దంపతులకు ఆశీస్సులు అందజేశారు. మనుగొండ వాస్తవ్యులు చాపర్తి యాకలక్ష్మి -- నర్సింహరాములు దంపతుల కుమార్తె వర్షిణి (మమతా) కోటేశ్ వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మదాసి రాంబాబు పాల్గొని నూతన దంపతులకు ఆశీస్సులు అందజేశారు. అల్లం బాల కిషోర్ రెడ్డి తరఫున బహుమతిని తుప్పరి వికాస్, గాడిదల బొంద్యాలు చేతుల మీదుగా వధూవరులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయ అశోక్ ఇతరులు పాల్గొన్నారు. అనంతరం, దశ్రు తండా వాస్తవ్యులు కేలోతు లక్ష్మి,కీ.శే. హరిలాల్ దంపతుల కుమారులు కేలోతు శరత్ శివరాణి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మదాసి రాంబాబు, దశ్రు తండా సర్పంచ్ కేలోతు అమృత బిక్షపతి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అల్లం బాల కిషోర్ రెడ్డి తరఫున బహుమతిని తుప్పరి వికాస్, సర్పంచ్ కేలోతు అమృత బిక్షపతి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గాడిదూల బొంద్యాలు, బోయ అశోక్, హర్జ్య తండా హరి నాయక్, మాజీ సర్పంచ్ కేలోతు సరోజన స్వామి, జరుప్ల తిరుపతి, జరుప్ల నరసింహ, కేలోతు రాజు, కేలోతు రవి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు ఆనందంగా, ఐశ్వర్యంగా, దీర్ఘకాలం సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.అల్లం బాల కిషోర్ రెడ్డి యువ సైన్యం.

# శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో విష్ణు పారాయణము

నర్సంపేట ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక



గూడూరు గ్రామం మండలంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి వారి మంగళశాషణములతో వార్షిక బ్రహోత్స వాళ్ళో భాగంగా వికాస తరంగిణి నర్సంపేట శాఖ వారి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ అష్టోత్తరపూజలు, విష్ణు సహస్ర నామపారాయణము ఘనంగా నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమం లో గూడూరు గ్రామం మహిళలు, అంజన్న మాలాధార భక్తులు నర్సంపేట విటి శాఖ బాధ్యులు మహిళలు పాల్గొన్నారు, నారాసింహ స్వామి జయశీతోత్స వాళ్ళో భాగంగా ఆధ్యాత్మిక కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆ సంస్థ కార్యదర్శి రంగనాధ స్వామి తెలిపారు, కార్యక్రమం లో కన్వీనర్ డాక్టర్ చామర్తి నందాకిశోర్, కోశాధికారి మెరుగోజు. రేణుక, కార్యకర్తలు చల్ల.వెంకట్ రెడ్డి శోభరాణి, రాధిక, చిలువేరు సాయి శ్రీనివాస్, పంచమర్తి సరిత, సంకినేన జ్యోతి కార్యవర్గ సభ్యులు పాల్గొని తీర్ధ వినియోగం తో కార్యక్రమం సుసశీపన్నం ఐనది..

# తెలంగాణ ఉద్యమకారులకు ఊరట ఇచ్చిన న్యాయస్థానం

**-16 సంవత్సరాల సుదీర్ఘ విచారణకు నేటి తో తెరపడింది..........**

నర్సంపేట ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక

వరంగల్ లీగల్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం, నాటి ఉద్యమ అవసరాల కోసం చేపట్టిన రైలు–రొఖోలో పాల్గొన్నారంటూ రైల్వే పోలీసులు నమోదు చేసిన కేసులో 13 మంది ఉద్యమకారులపై మోపిన అభియోగాలను కొట్టివేస్తూ హనుమకొండ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గండు రామలింగం గురువారం తీర్పు ఇచ్చారు. కేసు పూర్వపరాల్లోకి వెళితే 28 మే 2010 రోజు రాత్రి సమయంలో నెక్కొండ–ఇంటికన్నె మార్గంలోని రైల్వే లైన్ పై పెద్ద పెద్ద చెట్లను కొట్టివేయడమే కాక రైలు పట్టాలకు సంబంధించిన క్లిప్పులను తీసివేసి రైలు నడువకుండా చేశారన్న అభియోగంతో నెక్కొండ మండలం అలంకాని పేట గ్రామానికి చెందిన 12 మంది ఉద్యమ కారులతోపాటు అప్పటి నర్సంపేట పొలిటికల్ జేఏసీ చైర్మన్ సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్ పై వరంగల్ రైల్వే పోలీస్ విభాగం రైల్వే యాక్ట్ లోని 147, 150 సెక్షన్ ల కింద కేసు నమోదు చేసి ఉద్యమకారులను జైలుకు తరలించారు. రైల్వే సెక్షన్ ఇంజనీర్ రుక్మాంగద నాయుడు ఇచ్చిన ఫిర్యాదు పై అప్పటి వరంగల్ రైల్వే పోలీస్ ఇన్స్పెక్టర్ చైతన్య చందర్ వీరిపై కేసు నమోదు చేశారు.అప్పటి రైల్వే పోలీస్ డిఎస్పి దక్షిణామూర్తి కేసు దర్యాప్తు చేసి రైల్వే కోర్టులో చార్జ్ షీటు దాఖలు చేశారు.కాజీపేట లోని రైల్వే కోర్టులో ఈ కేసులో




ఉన్న ఉద్యమకారులు గుంటుక సోమయ్య, అంబటి శ్రీనివాస్, మాదాసు యాకయ్య, మాదాసు రవి, మాసం వెంకన్న, తాత సుధాకర్, సూరం రమేష్ రెడ్డి, మాదాసు రామ్మూర్తి , గాజుల కృష్ణ, ఆకుల ఉప్పలయ్య, సముద్రాల కనకయ్య, కోరుకొండ యాకయ్య, దంతాల రవి లు ఎనిమిది సంవత్సరాలపాటు విచారణ కు హాజరయ్యారు. అనంతరం ఈ కేసు హనుమకొండలోని ప్రిన్సిపల్ సబ్ కోర్టుకు బదిలీ కావడంతో అక్కడికి కూడా 8 సంవత్సరపాటు విచారణ ఎదుర్కొన్నారు,సాక్షాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి గుండు రామలింగం ఈ కేసులో బలమైన సాక్షాలతో నేరాన్ని రుజువు పర్చడలో రైల్వే పోలీసులు విఫలమయ్యారని భావిస్తూ 16 సంవత్సరాలు కొనసాగిన కేసును గురువారం రోజు కొట్టి వేశారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగాలకు తెగించి ఉద్యమంలో పాల్గొని అనేకమైన కేసులో జైలు పాలై ఆర్థికంగా మానసికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న వారందరిని తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించి తగిన ప్రోత్సాహకాలు కల్పించాలని కోరుతున్నాము.

# చర్ల సీహెచ్‌సీలో ఆరు నెలల్లో 100 శస్త్రచికిత్సలు

**-స్థానిక గిరిజనులకు వరంగా మారిన ప్రభుత్వాసుపత్రి.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 30

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిసర ప్రాంతాలకు వైద్య సేవల్లో కీలకమైన చర్ల ప్రభుత్వ ఆసుపత్రి గత ఆరు నెలల్లో 100 ట్యూబెక్టమీ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించి మరో మైలురాయిని సాధించింది. గతంలో చర్ల ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ లేకపోవడంతో ట్యూబెక్టమీ వంటి శస్త్రచికిత్సల కోసం రోగులు 56 కి.మీ దూరంలోని ఏరియా ఆసుపత్రి భద్రాచలం వరకు వెళ్లాల్సి వచ్చేది. దీంతో రోగులపై ఆర్థిక భారం, శారీరక ఇబ్బందులు అధికంగా ఉండేవి. ప్రస్తుతం సిజేరియన్ వంటి ప్రధాన శస్త్రచికిత్సలతో పాటు అత్యాధునిక టిఫా స్కానింగ్ సేవలు కూడా అందుబాటులోకి రావడం గమనార్హం. భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు సూచన మేరకు అప్పటి జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్ ప్రత్యేక దృష్టి సారించి ఆరు నెలల క్రితం చర్ల ఆసుపత్రిలో నూతన ఆపరేషన్ థియేటర్‌ను ఏర్పాటు చేసి అవసరమైన పరికరాలు సమకూర్చారు. అలాగే మాతృ సేవలకు అవసరమైన ప్రసూతి, పిల్లల, మత్తు వైద్య నిపుణులను నియమించారు. దీంతో స్థానికంగా అన్ని వైద్య సేవలు అందుబాటులోకి వచ్చి గిరిజన ప్రాంతాల ప్రజలకు పెద్ద ఊరట లభించింది.జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి. ప్రస్తుతం జిల్లా కలెక్టర్ అంకిత్ చర్ల ఆసుపత్రిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇటీవలే ఒక రేడియాలజిస్ట్ వైద్య నిపుణురాలిని నియమించారు. అలాగే అత్యవసర సేవలు నిరంతరంగా అందుబాటులో ఉండేలా ముగ్గురు ఎంబీబీఎస్ వైద్యులు, ముగ్గురు శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. మరింత విస్తృత సేవల దిశగా కృషి



-- డీసీహెచ్ఎస్ డా. రవి బాబు. డీసీహెచ్ఎస్ డా. రవి బాబు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ నేతృత్వంలో భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు మద్దతుతో మరింత విస్తృత వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా 100 ట్యూబెక్టమీ శస్త్రచికిత్సల మైలురాయి సాధించినందుకు చర్ల ఆసుపత్రి వైద్య బృందం డా. కె. శ్రావణి, డా. కె. శివ రామకృష్ణ ప్రసాద్ ఆపరేషన్ థియేటర్ సిబ్బందిని అభినందించారు. అవసరమైన మద్దతు అందించిన జిల్లా కలెక్టర్ అంకిత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఓపీ గదుల ఏర్పాటు, పరికరాల మంజూరు చేసిన ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్‌కు ధన్యవాదాలు తెలిపారు. చర్లలో నిర్మాణంలో ఉన్న 30 పడకల నూతన భవనం పూర్తయిన తర్వాత మరింత మెరుగైన వైద్య సేవలు అందించగలమని పేర్కొన్నారు. హర్షం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు చర్ల ఆసుపత్రిలో అందుతున్న సేవల పట్ల పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రతి చిన్న అవసరానికీ భద్రాచలం వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ అవసరం లేకపోవడం సంతోషకరమని తెలిపారు. ముఖ్యంగా గర్భిణి మహిళలకు చర్ల ఆసుపత్రి ఎంతో అనుకూలంగా మారిందని, దీంతో ఆర్థిక భారం మాత్రమే కాకుండా ప్రయాణ ఇబ్బందులు కూడా గణనీయంగా తగ్గాయని పేర్కొన్నారు.

# కొదురుపాక గ్రామంలో బాలల భద్రత

# డ్రగ్స్ రహిత తెలంగాణపై అవగాహన శిబిరం






సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, బాలల భద్రత మరియు డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాల సందర్భంగా గురువారం కొదురుపాక గ్రామంలో అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, నిర్లక్ష్యానికి గురైన వారు, కుటుంబ మద్దతు లేని బాలల పరిస్థితులపై సమగ్ర వివరాలు సేకరించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో మొత్తం 302 మంది పిల్లలు ఈ కోవకు చెందిన వారిగా గుర్తించినట్లు జిల్లా సంక్షేమ అధికారి ఈ లక్ష్మీరాజం తెలిపారు. వీరందరికీ ప్రభుత్వం తరఫున విద్య, వైద్యం, వసతి వంటి మౌలిక సౌకర్యాలు అందించేందుకు మిషన్ వాత్సల్య విభాగం కృషి చేస్తోందని పేర్కొన్నారు. పిల్లలకు అవసరమైన జనన ధృవీకరణ పత్రాలు, తల్లిదండ్రుల మరణ ధృవీకరణ పత్రాలు, కులం, ఆదాయం, బ్యాంక్ ఖాతా, ఆధార్ వంటి పత్రాలను అందించేందుకు జిల్లా కలెక్టర్ శ్రీమతి గరిమ అగ్రవాల్ ఐఏఎస్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దత్తత విషయంలో చట్టపరమైన విధానాలను తప్పనిసరిగా అనుసరించాలని, అక్రమంగా పిల్లల కొనుగోలు, అమ్మకాలు జరిపితే కఠిన శిక్షలు, జరిమానాలు తప్పవని హెచ్చరించారు. అలాగే పిల్లల సంరక్షణకు ముందుకు వచ్చే సంస్థలు ప్రభుత్వానికి వివరాలు అందించి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.ఫోస్టర్ కేర్ విధానంలో పిల్లలను తాత్కాలికంగా పెంచాలనుకునేవారు, లేదా సంస్థలకు విరాళాలు అందించాలనుకునే వారు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీడీపీఓ సుచరిత, జిల్లా విమెన్ హబ్ కోఆర్డినేటర్ రోజా, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కవిత, లీగల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ అంజయ్య, సర్పంచ్ కత్తెరపాక మంజుల, ఎంపీడీవో జయశీల, తహసీల్దార్ షరీఫ్, మండల విద్యాధికారి, వైద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందుతున్న ఆఫీసర్ నూతాల సుజ్ఞాన్ కి ఆత్మీయ సన్మానం




భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 30

సింగరేణి సంస్థ పర్సనల్ డిపార్ట్మెంట్ లో సుమారు 38 సంవత్సరాలపాటు పని చేసి ప్రస్తుతము సింగరేణి ప్రధాన కార్యాలయ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నందు సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కమ్యూనికేషన్ ఆఫీసర్ గా పనిచేస్తూ గురువారం న పదవీ విరమణ పొందుతున్న నూతాల సుజ్ఞాన్ ని జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ఽ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ వెల్ఫేర్, ఏఈపిఏటిబి సెల్, ఆర్సి, కమ్యూనికేషన్, స్పోర్ట్స్, సిపిఆర్ఎంఎస్ విభాగాల డిజిఎం(పర్సనల్) లు, డివై.పిఎం లు, సీనియర్ పిఓ లు ఇతర అధికారులు పర్సనల్ డిపార్ట్మెంట్ల సిబ్బంది సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు గురువారం గురువారమున పూల మాలలతో, శాలువాలతో జ్ఞాపికలతో ఘనముగా సన్మానించారు. సంధర్భముగా వారు మాట్లాడుతూ గావిస్తున్న సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కమ్యూనికేషన్ ఆఫీసర్ నూతాల సుజ్ఞాన్ సింగరేణి సంస్థలో క్లర్క్ స్థాయి నుండి సీనియర్ పర్సనల్ ఆఫీసర్ గా 38 సంవత్సరాల సుధీర్ఘ సర్వీసులో అంకిత భావం, క్రమశిక్షణ, సమయపాలన తో కష్టించి పనిచేశారని తెలుపుతూ వారి శేష జీవితం సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా గడపాలని అన్నారు. కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ఽ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, పి.వేణు గోపాల రావు, డివై.పిఎం లు కే.సునీల్ కుమార్, కే.శివ కుమార్, సీనియర్ పిఓ లు ఎం.శ్రీనివాస్, పి.కాంతరావు, పర్సనల్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

# కవిత పార్టీకి 'టీఆర్ఎస్' పేరు ఖరారు

## కేంద్ర ఎన్నికల సంఘం అధికారిక ప్రకటన

**-జిల్లా నాయకుల్లో హర్షం**

హావెలిఘనపూర్ (మెదక్) (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 30



మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కేంద్ర ఎన్నికల సంఘం బిగ్ రిలీఫ్ ఇచ్చింది. ఆమె ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీకి "తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)" పేరును అధికారికంగా కేటాయిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఎన్నికల సంఘం అధికారులు బంజారాహిల్స్‌లోని కవిత నివాసానికి చేరుకుని పార్టీ పేరుకు అనుమతి మంజూరు చేసిన లేఖను అందజేశారు. ఈ పరిణామంతో పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. జిల్లా కేంద్రంలో టీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ హైదరాబాద్ లోని తన నివాసం లో కవిత ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా టీఆర్ఎస్ జిల్లా నాయకుడు వీరప్పగారి రమేష్ గౌడ్ మాట్లాడుతూ, పార్టీకి అధికారిక గుర్తింపు లభించడం ఎంతో సంతోషకరమని అన్నారు. త్వరలో పార్టీ ఆధ్వర్యంలో పలు ప్రజా కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల సమస్యలపై ప్రతిపక్ష హోదాలో పోరాటం చేస్తామని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి ప్రతి సమస్యపై గళమెత్తి పోరాడేందుకు పార్టీ కట్టుబడి ఉందని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే తమ లక్ష్యమని రమేష్ గౌడ్ పేర్కొన్నారు.

# పదవ తరగతి మండల టాపర్లను అభినందించిన ఎంఈఓ శోభారాణి



వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 30( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని పదవ తరగతిలో అత్యధిక మార్కులతో, అద్భుత విజయాన్ని సాధించిన చల్లూరు గ్రామంలోని ఆల్ఫ్రెడ్ నోబెల్ హైస్కూల్ విద్యార్థులను గురువారం మండల ఎంఈఓ శోభారాణి, పాఠశాల చైర్మన్ జాన్ థామస్, స్కూల్ ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ లు పూల గుచ్చాలు అందజేస్తూ అభినందించారు.

## పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు



మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 30:(తెలంగాణ పత్రిక):-

నిన్న తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో స్థానిక హౌసింగ్ బోర్డు లోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థులు విజయ ఢంకా మోగించారు. నూరు శాతం ఉత్తీర్ణతతో పట్టణంలో సంచలనం సృష్టించారు. ఈ ఫలితాలలో 600 కు 575 మార్కులు సాధించి కుమారి శ్యామకూరి తేజస్విని స్కూల్ టాపర్ గా నిలిచారు. అలాగే 500 పైగా మార్కుకు సాధించిన వారు 42 మంది ఉన్నారు. బి. ఇందులత ( 567), వి.తరుణి ( 567), బి. లిఖిత వర్ష ( 562), కె.అశ్వతి (560), ఎం. డి. మసీహ (558), టి. లెవీ మైకేల్ ( 557), డి. ఉమా మహేశ్వరి (556), ఎల్. రాహుల్ ( 552), షేక్ హుమెరా తబస్సుమ్(551), డి. పావనిశ్రీ( 550), షేక్ నబిహ (549), ఎల్. రూపా రెడ్డి ( 549), నబిలా ఉరూజ్ ( 547), పి . తరుణి ( 546), జి. జీతేష్ ( 544), డి. రిషిక ( 542) ల తో పాటు మిగతా పిల్లలు అందరూ అద్భుతమైన ఫలితాలు సాధించి అందరి మన్ననలను పొందారు. ఈ రోజు స్కూల్ ప్రాంగణం లో విజేతలను అభినందిచారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ కె. కె. జయరాజన్ మాట్లాడుతూ మేము స్కూలు ప్రారంభం నుండియే ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో, అనుభవం మరియు శిక్షణ గల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల సహకారం తో సకాలంలో సిలబస్ పూర్తి చేసి డిసెంబరు నుండియే పిల్లలకు ఒక వైపు రివిజన్ చేయిస్తూ, మరో వైపు ప్రతిరోజూ పాఠ్యాంశాల వారిగా పరీక్షలు నిర్వహిస్తూ, తదుపరి మార్కులను విశ్లేషణ చేస్తూ, పిల్లలను ప్రభుత్వ వార్షిక పరీక్షలకు సన్నద్ధులను చెయ్యడం వలన ఈ రోజు ఇంత అద్భుతమైన ఫలితాలను సాధించడం జరిగిందని అన్నారు. సూక్ష్మ పరీక్షా విధానం ను మా స్కూల్ లో వర్తింప చేయడం వలన ప్రతి ఒక్క విద్యార్థి సబ్జెక్ట్ పై పూర్తి గ్రిప్ సాధించడం వలన పిల్లలు పరీక్షలను హాయిగా రాసి, మంచి ఫలితాలను సాధించి స్కూలుకు, సబ్జెక్ట్ టీచర్లకు, అలాగే తల్లి దండ్రులకు మంచి పేరు తెచ్చారని, ఇదే విజయ పరంపరను వారి భావి జీవితంలో ఉన్నత తరగతులలో సాధించాలని, మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగాలని అభినందించారు. ఇట్టి కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ జిన్సీ జయరాజన్, హెడ్ మాస్టర్ టి. ఎం. సుజయ్ కుమార్, ఐ.ఐ.టి విభాగాధిపతి, యరగాని ప్రసాద్, ప్రైమరీ ఇన్చార్జి శ్రీమతి రాధిక, పదవ తరగతి సబ్జెక్ట్ నిపుణులు, పాఠశాల అకౌంటెంట్ శ్రీ రేపాల రవి కుమార్ పాల్గొని విజేతలను అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన మెగావత్ మంగ్తా మృత దేహాన్ని సందర్శించి... భాస్కర్ రావు



మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 30:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు రహదారిపై బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. కేశవ డాబా సమీపంలో అదుపు తప్పిన కారు బైక్‌ను ఢీకొనడంతో మైసమ్మకుంట తండాకు చెందిన మెగావత్ మంగ్తా అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ప్రాంతాన్ని విషాదంలో ముంచేసింది. సమాచారం అందుకున్న వెంటనే మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మరో మాజీ ఎమ్మెల్యే తిప్పిన విజయ సింహా రెడ్డి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మంగ్తా మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, తక్షణ సాయం కింద 10,000రూపాయల ఆర్థిక సాయం అందచేశారు, ఈ దారుణ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ కుటుంబానికి న్యాయం జరగాలని తప్పిదులకు కఠిన శిక్షలు పడాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరగకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు స్పష్టం చేశారు. వారి వెంట, దానవత్ చిట్టిబాబు నాయక్, సర్పంచ్ వెంకటేశ్వర్లు, రాందాస్, జటావత్ వినోద్ నాయక్, మలవత్ రవీందర్ నాయక్, , కూర్య శీను, రవి, తదితరులు ఉన్నారు.ద

## పదో తరగతి విద్యార్థులకు సన్మానం

ముధోల్:30ఏప్రిల్(తెలంగాణ పత్రిక)



మండలంలోని మచ్కల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. బుధవారం విడుదల చేసిన పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు గాను ఎన్ .ఉమా 550, ఆర్ సంజన 536, ఎస్. శృతి 533, కే.గంగాప్రసాద్ 529 సాధించారు. దీంతో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వరూప రాణి, బీజేవైఎం మండల అధ్యక్షుడు సూర్యవంశీ శ్రీధర్ పటేల్, గోవిందరావు పటేల్, ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులను సాధించారన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉత్తమమైన మార్కులను సాధించి మంచి స్థాయిలో స్థిరపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# మిర్యాలగూడ బీసీ భవన్ లో శ్రీ శ్రీ 116వ జయంతి

**-శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన బీసీ జేఏసీ నాయకులు**




మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 30:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ బీసీ జెఏసి ఆధ్వర్యంలో స్థానిక బీసీ భవన్‌లో మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీ శ్రీ) 116వ జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన నాయకులు, కవులు, సామాజిక కార్యకర్తలు శ్రీ శ్రీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన సాహిత్య ప్రస్థానం సామాజిక చైతన్యం, విప్లవాత్మక ఆలోచనలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీసీ జెఏసి కో-కన్వీనర్లు దాసరాజు జయరాజు, చేగోండి మురళి యాదవ్, పున్నా రాములు నేతలు మాట్లాడుతూ, శ్రీ శ్రీ కవిత్వం తెలుగు సాహిత్యంలో ఒక కొత్త దిశను ఆవిష్కరించిందని పేర్కొన్నారు. ఆయన రచనలు కేవలం కవితలకే పరిమితం కాకుండా సామాజిక మార్పుకు ఆయుధాలుగా మారాయని, శ్రమజీవుల బాధలను పీడిత వర్గాల ఆవేదనను ప్రపంచానికి తెలియజేసిన గొప్ప కవి అని కొనియాడారు. దాసరాజు జయరాజు మాట్లాడుతూ, శ్రీ శ్రీ "మహాప్రస్థానం" వంటి కృతులు సామాజిక చైతన్యానికి పునాది వేసాయని సమాజంలో ఉన్న అన్యాయాలపై ప్రశ్నించే ధైర్యాన్ని యువతలో నింపాయని తెలిపారు. చేగోండి మురళి యాదవ్ మాట్లాడుతూ, శ్రీ శ్రీ చూపించిన మార్గం నేటి తరం అనుసరించాల్సినదని, సమానత్వం, న్యాయం, స్వాభిమానంతో కూడిన సమాజ నిర్మాణానికి ఆయన భావజాలం ఎంతో దోహదపడుతుందని చెప్పారు. పున్నా రాములు నేత మాట్లాడుతూ, బీసీ వర్గాల సాధికారతకు శ్రీ శ్రీ ఆలోచనలు మార్గదర్శకంగా నిలుస్తాయని, ఆయన సాహిత్యం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తుందని అన్నారు. వక్తలు మరింతగా మాట్లాడుతూ, శ్రీ శ్రీ కవిత్వాన్ని ప్రజల జీవితాలతో అనుసంధానం చేసి, సామాజిక బాధ్యతను సాహిత్యంతో కలిపిన అరుదైన మహాకవి అని గుర్తుచేశారు. ఆయన రచనలు కాలానుగుణంగా మారుతున్నప్పటికీ, అందులోని భావాలు ఎప్పటికీ పాతబడవని అన్నారు. ముఖ్యంగా యువతలో చైతన్యం కలిగించడంలో ఆయన కవిత్వం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపసాటి మధుసూదన్, యనగండ్ల నర్సయ్య, పొన్నెబోయిన వెంకన్న, నకిరేకంటి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# లీగల్ నోటీసులు పంపించి బెదిరిస్తే భయపడం

**-శాఖపరమైన విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**-ఉపాధ్యాయ- విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు**



దేవరుప్పుల, ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల మండల కేంద్రంలోని బాలయేసు ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్ జేసురాజు దౌర్జన్యపూరిత ప్రవర్తనను ఖండిస్తూ, ఉపాధ్యాయ సంఘానికి, రిపోర్టర్లకు జేసురాజు లీగల్ నోటీసులు పంపిన బెదిరింపు చర్యలపై ఉపాధ్యాయ విద్యార్థి ప్రజా సంఘాలు మండిపడ్డాయి. గురువారం దేవరుప్పుల మండలంలోని కామారెడ్డి గూడెం హైస్కూల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు సంయుక్తంగా జేసురాజు చర్యలను నిరసిస్తూ అతని మీద పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు ఆ పాఠశాల పైన సమగ్ర దర్యాప్తు జరిపి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా వివిధ సంఘాల బాధ్యులు మాట్లాడుతూ, విధి నిర్వహణలో భాగంగా సెలవు రోజుల్లో పాఠశాల ఓనిర్వహిస్తున్న విషయాన్ని నిర్ధారించుకోవడానికి పాఠశాల సందర్శనకు వెళ్లిన మండల విద్యాశాఖ అధికారి గుంటిపల్లి కళావతిపై దాడి చేసిన విషయం విధితమే. అట్టి వార్తలురాసిన పలుపత్రికల విలేకరులకు, మండల విద్యాశాఖ అధికారికి అండగా నిలిచిన ఉపాధ్యాయ సంఘాల బాధ్యులకు లీగల్ నోటీసులు పంపించి భయపెట్టాలని చూస్తున్న బాల యేసు పాఠశాల కరస్పాండెంట్ జేసురాజు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బెదిరింపులకు పాల్పడి నేరం చేయడమే కాకుండా, ఆ వార్త రాసిన విలేఖరులకు, అండగా నిలబడ్డ సంఘాల బాధ్యులకు లీగల్ నోటీస్ లు పంపి బాలయేసు కరస్పాండెంట్ తన దురహంకారాన్ని చాటుకున్నాడన్నారు. ఆధిపత్య స్వభావాన్ని మరోసారి ప్రదర్శించాడని వారంతా మండిపడ్డారు. లీగల్ నోటీసులు పంపిస్తే భయపడమని, అతనిపై చర్యలు జరిగే దాకా పోరాటం చేస్తామని నినదించారు. ఎంఈవో పై, సిఆర్పిపై కరస్పాండెంట్ జేసురాజు దాడి చేసిన ఘటన నేపథ్యంలో సమాజంలో ఆ పాఠశాల గురించి విస్తృతమైన చర్చ జరుగుతున్నదన్నారు. జనగామ, హైదరాబాద్ ప్రాంతాల కంటే ఎక్కువ స్థాయిలో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆగ్రామ్ వ్యక్తం చేశారు. అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, ఎగ్జామ్ ఫీజు, బస్ ఫీజు, పాఠశాల డెవలప్మెంట్ ఫీజు వంటి పేర్లతో తల్లిదండ్రుల నుండి అత్యధికంగా డబ్బు వసూలు చేస్తున్నారని దుయ్యబట్టారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ప్రైవేటు పుస్తకాలు, నోట్స్, యూనిఫాం పేరుతో ఎక్కువ మొత్తంలో దోచుకుంటున్నారని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. ఒక ప్రభుత్వ అధికారికే రక్షణ లేని పరిస్థితి చాలా అన్యాయమని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పాఠశాల గుర్తింపు, సెక్షన్ పరిమితులు, పదవ తరగతి విద్యార్థులకు రెసిడెన్షియల్ అనుమతి, ఉపాధ్యాయుల అర్హతలు, పాఠశాల బస్సులు, వాటి డ్రైవర్ల అర్హతలు, అటెండెంట్లు ఉన్నారా అని ప్రశ్నించారు. పాఠశాలలో విద్యార్థులకు గల సౌకర్యాలు తదితరాంశాలపైన సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘించిన పక్షంలో ఆ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలన్నారు. ముఖ్యంగా కరస్పాండెంట్ జేసురాజు ఆధిపత్యం, నేరపూరిత ప్రవర్తనను నియంత్రించాలని, అతనిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఎంఈవో పై దాడి చేసిన బాలయేసు కరస్పాండెంట్ పైన పోలీసులు కఠిన చర్యలు తీసుకొని పక్షంలో, ఈ విషయమై జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో కూడా ఐక్య కార్యాచరణ రూపొందించి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఉపాధ్యాయ సంఘానికి, విలేకర్లకు పంపిన లీగల్ నోటీసులను బేషరతుగా జేసురాజు వాపస్ తీసుకోవాలని, విద్యార్థి ఉపాధ్యాయ ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేసారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సింగారపు రమేష్, బిఎస్పిజిల్లా ప్రధాన కార్యదర్శి మబ్బు ఉదయ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సుమ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైసా రాజశేఖర్, బి.ఎస్.పి కోశాధికారి తాండ్ర అఖిల్, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నరసింహ, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిర్రు నాగేశ్వర్, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. డి. షరీఫ్, ఇ. రాంరెడ్డి, డిటిఎఫ్ మండల నాయకుడు గైని శంకరయ్య, యుటిఎఫ్ మండల ప్రతినిధి సుజిత్, డిటిఎఫ్ ఉపాధ్యాయులు చిత్రాల శ్రీనివాస్, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 30

పోలీస్ శాఖలో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి గురువారం పదవీ విరమణ పొందిన ఐదుగురు ఏఎస్ఐలు,ఒక హెడ్ కానిస్టేబుల్ ను గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా సత్కరించడం జరిగింది.జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు వీరిని ఘనంగా సత్కరించారు. కొమరారం పోలీస్ స్టేషన్ లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బి.తాతారావు, డి ఎ ఆర్ నందు ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న టి.వెంకట్రావు, అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ నందు ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న టి.వెంకట సుబ్బారావు,ఇల్లందు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ అబ్దుల్ ఘని, డి ఎ ఆర్ నందు ఏఆర్ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న కొరసా నాగేశ్వరరావు డి ఎ ఆర్ నందు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు బి.శ్రీరామ్ గురువారం పదవీ విరమణ పొందడం జరిగింది.పదవీ విరమణ పొందిన ఈ ఆరుగురు అధికారులను డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామితో పాటు ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,కార్యాలయ ఏవో మంజ్యా నాయక్,ఎంటిఓ సుధాకర్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు ఇతర అధికారులు,పోలీసు అధికారుల సంఘం సభ్యులు శాలువాలతో,పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది.అనంతరం పోలీస్ శాఖలో వీరి అనుభవాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా డిఎస్పీ మల్లయ్య స్వామి మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.సుమారు 40 ఏళ్ల పైన పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.తమ దైనందిన కార్యక్రమాలలో వ్యాయామం,యోగా,ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అనంతరం పదవీ విరమణ పొందిన ఆరుగురు అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

# ఫ్లై ఓవర్ నిర్మాణాలు వెంటనే చేపట్టి ప్రమాదాలను అరికట్టాలి

**-మిర్యాలగూడ ప్రధాన రహదారుల్లో కుడళ్ళు ఏర్పాటు చేయాలి.**
**-పట్టణంలోని రహదారి ఫుట్ బోర్డుల పై పార్కింగ్ నిషేదించాలి.**
**-టిడిపి నాయకులు పోగుల సైదులు గౌడ్.**

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 30:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని బైపాస్ రోడ్ పరిధిలో ముఖ్యంగా నందిపాడు చౌరస్తా చిల్లాపురం రైల్వే స్టేషన్ రోడ్, చింతపల్లి చౌరస్తా గుంటూరు చౌరస్తా ప్రాంతాల్లో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని టిడిపి నాయకులు పోగుల సైదులు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ఒక దుర్ఘటనలో అధిక వేగంతో వచ్చిన వాహనం (కారు ) మరియు రోడ్డు దాటుతున్న ద్విచక్ర వాహనదారుడిని ఢీకొనడంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడం జరిగింది. ఇలాంటి బాధాకర సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు తక్షణ చర్యలు అవసరం అన్నారు. అందులో భాగంగానే ఫ్లై ఓవర్ నిర్మాణాలు త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలన్నారు ట్రాఫిక్ పోలీసులను నిరంతరం విధుల్లో నియమించాలి వారు వాహనదారులపై చలానాలు వేయడానికి మాత్రమే కాకుండా పట్టణంలోని ప్రధాన రహదారులపై ట్రాఫిక్ సమస్యల పరిష్కరించడానికి దోహదపడాలి అని అన్నారు. స్పీడ్ బ్రేకర్లు మరియు రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలి. జీబ్రా క్రాసింగ్‌లు మరియు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి సీసీ కెమెరాలు అమర్చి ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలి అని అన్నారు. రోడ్డు విస్తీర్ణం తక్కువగా ఉన్న కారణం చేత వీధి,చిరు వ్యాపారులు వాహనదారులు రోడ్డు ఆక్రమించకుండా తగు చర్యలు తీసుకోవాలి చిరు వ్యాపారులకు అనువైన ప్రాంతం వ్యాపార స్థలాన్ని ఏర్పాటు చేయాలని రోడ్డు డివైడర్ నిర్మాణాల్లో కూడలిని వదిలి ఏర్పాటు చేయాలి పట్టణంలోని సాగర్ రోడ్డు ప్రాంతాల్లో యూటర్న్ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున రాత్రి వేళల్లో సరిపడా వీధి దీపాలు ఏర్పాటు చేయాలి పై చర్యలు అమలు చేస్తే ప్రమాదాలను గణనీయంగా




తగ్గించవచ్చని అన్నారు. ఈ సమస్యను అత్యవసరంగా పరిగణలోకి తీసుకొని తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

# సఖి సెంటర్లో బాధితులకు అత్యుత్తమ సేవలు

**-మెదక్ జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల పనితీరు ఆదర్శం**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 30 ఏప్రిల్

సఖి సెంటర్లో బాధితులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్నరని మెదక్ జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల పనితీరు ఆదర్శంగా ఉంధని మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్ అన్నారు. నర్సాపూర్ పరిధిలో సఖి సెంటర్ రెడ్డిపల్లి అంగన్వాడి సెంటర్ తనిఖీ చెసారు. నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్ సఖి సెంటర్లో బాధితులకు అత్యుత్తమ సేవలు అందాలని ప్రేమ్ చంద్ అన్నారు. ముందుగా సఖి సెంటర్లో రిజిస్టర్లని తనిఖి చేస్తూ క్లిష్టమైన కేసులను గురించి అడిగి తెలుసుకున్నారు.అలాగే మహిళలు పని చేసే చోట కలిగే ఇబ్బంధులని గురించి




మహిళలపై లైంగిక దాడి చట్టము పై కూడా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. అనంతరం అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి గర్భిణులు, బాలింతలకు పోషక విలువలున్న ఆహార పదార్థాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో తల్లీబిడ్డలకు సంపూర్ణ పోషకాహారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, సంబంధిత అంగన్వాడి సిడిపిఓలు , అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.



# మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అలవాటు గల ఇంటి దొంగతన నేరస్థుడు అరెస్ట్

రంగారెడ్డి జిల్లా,శేరిలింగంపల్లిఏప్రిల్30,(తెలంగాణ పత్రిక)

నిర్దిష్ట సమాచారం ఆధారంగా ఈ రోజు తేదీ 30-04-2026న మియాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, కూకట్‌పల్లి మండల పరిధిలో అలవాటు గల ఇంటి దొంగతన నేరస్థుడు కల్లూరి లక్ష్మణ్‌ను అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుంచి దొంగిలించిన విలువైన విద్యుత్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు తాను పని చేసే ప్రదేశాలలో విద్యుత్ సంబంధిత ఖరీదైన సామగ్రిని గమనించి, అవకాశం దొరికినప్పుడు వాటిని చాకచక్యంగా దొంగిలించేవాడు. ఇతర వస్తువులతో కలిపి వాటిని బయటకు తరలించి, అనంతరం అక్కడి నుంచి పరారయ్యేవాడు.

అరెస్టైన నిందితుడి వివరాలు
కల్లూరి లక్ష్మణ్,
తండ్రి పేరు : సాయిలు
వయస్సు : 39 సంవత్సరాలు
వృత్తి : విద్యుత్ పనివాడు
నివాసం : ఇంటి నంబర్ 157, పెంట్ హౌస్, రామ్‌రెడ్డి నగర్, ఐడీఏ జీడిమెట్ల, హైదరాబాద్
స్వస్థలం : నవీపేట్, నిజామాబాద్ జిల్లా
నమోదు చేసిన కేసు వివరాలు
నేర సంఖ్య : 531/2026
చట్టం ప్రకారం నమోదు చేసిన విభాగం : 305 (ఎ) భారత న్యాయ సంహిత



పోలీస్ స్టేషన్ : మియాపూర్ పోలీస్ స్టేషన్
కమిషనరేట్ : సైబరాబాద్

**-నేరం చేసే విధానం**

నిందితుడు విద్యుత్ పనులు చేసే వ్యక్తి కావడంతో పని ప్రదేశాలలో ఉన్న ఖరీదైన విద్యుత్ పరికరాలపై అవగాహన కలిగి ఉండేవాడు. అదే అవకాశంగా తీసుకుని విద్యుత్ నియంత్రణ పరికరాలు, నిల్వ విద్యుత్ యంత్రాలు వంటి వస్తువులను దొంగిలించేవాడు. వాటిని తన దగ్గర ఉన్న ఇతర సామగ్రితో కలిపి బయటకు తీసుకెళ్లి నేరం చేసిన తర్వాత తప్పించుకునేవాడు.

**-అరెస్ట్ వివరాలు**

30-04-2026 ఉదయం సమయంలో పోలీసులు నిందితుడి నివాసానికి వెళ్లి అతడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతను తన నేరాన్ని




స్వయంగా అంగీకరించడంతో, అతని చెప్పిన వివరాల ఆధారంగా దొంగిలించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

స్వాధీనం చేసిన వస్తువులు
విద్యుత్ నియంత్రణ పరికరాలు 6
విద్యుత్ నిల్వ యంత్రాలు 8
ద్విచక్ర వాహనం -- వాహన సంఖ్య టీజీ 08 ఎల్ 2217 మొత్తం స్వాధీనం చేసిన ఆస్తి విలువ సుమారు రూ. 1,50,000/ అభినందనలు మియాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి అలవాటు గల దొంగను అరెస్ట్ చేసి దొంగిలించిన వస్తువులను తిరిగి స్వాధీనం చేసుకోవడం పట్ల ఉన్నతాధికారులు వారిని అభినందించారు..

# పిల్లలకు న్యాయపరమైన హక్కులు, ఆరోగ్యం, విద్య మరియు భద్రతపై అవగాహన







**-బాలల సంరక్షణ ఎగ్జిబిషన్ పరిశీలించినమహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 30 ఏప్రిల్

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బాలల సంరక్షణపై ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ను సంబంధిత సంక్షేమ అధికారి హేమ భార్గవి తో కలిసి మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల సంరక్షణ పై జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమవారం సమర్థవంతంగా అమలు చేయడంపై అభినందనీయం అని కొనియాడారు. బాలల సంరక్షణ ఎగ్జిబిషన్ ను పిల్లలకు ప్రతిరోజు సందర్శించే విధంగా చూడాలని పిల్లలకు న్యాయపరమైన హక్కులు, ఆరోగ్యం, విద్య మరియు భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు, పిల్లల అభివృద్ధికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు .ఓ హేమ భార్గవి. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో పెరిగిన టావర్' శస్త్రచికిత్సలు

**-గతేడాదితో పోలిస్తే 34 శాతం వృద్ధి**



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి ఏప్రిల్ 30,(తెలంగాణ పత్రిక)

హైదరాబాద్ నగరంలో తక్కువ కోతతో నిర్వహించే ఆధునిక గుండె శస్త్రచికిత్సలు గణనీయంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా వృద్ధుల్లో కనిపించే గుండె ప్రధాన కవాటం ఇరుకుగా మారే అయోర్టిక్ స్టెనోసిస్ సమస్యకు ట్రాన్స్‌క్యాథెటర్ అయోర్టిక్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ (టావర్) చికిత్సకు అధిక ప్రాధాన్యం లభిస్తోంది. గత ఏడాదితో పోలిస్తే ఈ టావర్ శస్త్రచికిత్సలు 34 శాతం పెరిగినట్లు వైద్య నిపుణులు వెల్లడించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రతి సంవత్సరం సుమారు 350 నుంచి 400 వరకు టావర్ శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయాసం, అలసట, ఛాతీలో అసౌకర్యం వంటి లక్షణాలను చాలామంది వృద్ధాప్యానికి సంబంధించిన సాధారణ సమస్యలుగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారని, అయితే అవి గుండె కవాట సమస్యలకు సంకేతాలు కావచ్చని ఏఐజీ ఆసుపత్రి గుండె చికిత్స విభాగం నిపుణులు హెచ్చరించారు. ఏఐజీ ఆసుపత్రుల కార్డియాక్ క్యాత్ ల్యాబ్ డైరెక్టర్, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ అనుజ్ కపాడియా, క్యాత్ ల్యాబ్ సహాయ డైరెక్టర్, సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ స్వరూప్ భరడి మాట్లాడుతూ, ఆధునిక వైద్య సదుపాయాలు మరియు నిపుణులైన వైద్య బృందాల సహకారంతో గతంలో శస్త్రచికిత్సకు అత్యంత ప్రమాదకరంగా భావించిన రోగులకు కూడా ఇప్పుడు టావర్ విధానం ద్వారా సురక్షితంగా చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఈ విధానంతో రోగులు త్వరగా కోలుకోవడమే కాకుండా, ఆసుపత్రిలో ఉండే సమయం కూడా తగ్గుతోందని వారు పేర్కొన్నారు. వృద్ధులు గుండె సంబంధిత లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

## అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ భవనాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



కామారెడ్డి , ఏప్రిల్ 30,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లాలో నిర్మాణంలో నిలిచిపోయిన అంగన్వాడీ భవనాల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ, జిల్లా పంచాయతీ అధికారి, డీఈపీఆర్ఓ, డిడబ్ల్యూఓ, సీడీపీఓలు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల నిర్మాణ పనుల పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు త్వరితగతిన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా ఎక్కడెక్కడ నిర్మాణ అవసరాలు ఉన్నాయో గుర్తించి, అక్కడ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని సూచించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అన్ని నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి అంగన్వాడీ కేంద్రాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.

## ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యాచరణ

**-మే 2న అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో సభలు:**
**-కామారెడ్డి జిల్లాకలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

కామారెడ్డి , ఏప్రిల్ 30,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రజా పాలన , ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యాచరణలో భాగంగా మే2న కామారెడ్డిజిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి సభల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ “ప్రజా పాలన అంటే ప్రజల వద్దకే పాలన. 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో సభలు నిర్వహించి, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, సత్వర పరిష్కారం చూపడమే మన లక్ష్యం” అని తెలిపారు.“సభలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి. అర్జీల స్వీకరణ, పరిష్కారానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలి. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి. తాగునీరు, నీడ, వైద్య సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలి” అని అధికారులకు సూచించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మదన్ మోహన్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి మురళి మరియు సిపిఓ రఘునందన్ పాల్గొన్నారు.

## కానామెట్టు చెరువు కబ్జాదారులపై ఉక్కుపాదం మోపాలి

-అధికారుల మౌనం వెనుక ఎవరి అండ..?
-హైడ్రా తీరుపై సీపీఐ నేతల ఆగ్రహం



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి ఏప్రిల్ 30,(తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి మండల పరిధిలోని కానామెట్టు చెరువును కూకట్‌పల్లి సర్వే నంబర్ పేరుతో కబ్జా చేసి కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అక్రమంగా స్వాహా చేస్తున్న వారిపై వెంటనే ఉక్కుపాదం మోపాలని సీపీఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు, టీ రామకృష్ణ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. లేని సర్వే నంబర్లను సృష్టించి చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూములను మాయం చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్న భూకబ్జాదారులు అధికారుల కళ్లముందే దర్జాగా వ్యవహరిస్తున్నా సంబంధిత శాఖలు నోరు మెదపకపోవడం అనుమానాలకు తావిస్తోందని మండిపడ్డారు. పేదవాడి గుడిసె కనిపిస్తే అర్ధరాత్రి బుల్డోజర్లు తీసుకెళ్లే హైడ్రా అధికారులకు, కోట్ల రూపాయల అక్రమ నిర్మాణాలు మాత్రం కనిపించకపోవడం వెనుక అసలు మర్మమేంటని ప్రశ్నించారు. చట్టం పేదలకు ఒకటి, ధనవంతులకు మరొకటా అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రాకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే కానామెట్టు చెరువులోని అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసి, కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. లేకపోతే అధికారులు స్వయంగా కబ్జాదారులతో కుమ్మక్కై ఉన్నారనే ప్రజల అనుమానం మరింత బలపడుతుందని హెచ్చరించారు. చెరువులను కాపాడాల్సిన అధికారులే కబ్జాలకు కాపలాదారులుగా మారితే ప్రజలు ఎవరిని నమ్మాలని ప్రశ్నించారు. ప్రజా ఆస్తులను దోచుకుంటున్న భూకబ్జాదారులపై చర్యలు తీసుకోకపోతే భారీ ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతామని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, హైడ్రా ఉన్నతాధికారులకు వెంటనే ఫిర్యాదు చేస్తామని, అయినా స్పందన లేకుంటే కోర్టు ద్వారానే న్యాయపోరాటం చేపట్టి కబ్జాదారుల గూటిని కదిలిస్తామని ప్రకటించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ నాయకులు కె. చందు యాదవ్, కె. వెంకటస్వామి, తుపాకుల రాములు, కాసిం, వెంకటేష్, జెట్టి శ్రీను, తిరుపతయ్య, కిరణ్, బాలస్వామి, అజయ్ తదితరులు పాల్గొన్నారు..

## సిరిసిల్లలో ప్రగతి విద్యాలయం పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో ఉన్న ప్రగతి విద్యాలయం ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రభంజనం సృష్టించింది. ఈ సందర్భంగా జిల్లాలో ఐదవ స్థానాన్ని సాధించి పాఠశాల ప్రత్యేక గుర్తింపు పొందింది.పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ చాటుకున్నారు. ఎల్. ప్రదీప్ 577 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, ఈ. సంజన 570 మార్కులు, ఎన్. సాయి చరణ్ 567 మార్కులు, వి. శ్రీకాంత్ 562 మార్కులు, ఎం. వరుణ్ 562 మార్కులు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.ఈ ప్రతిభావంతులైన విద్యార్థులను సిరిసిల్ల డిఎస్పీ కె. నాగేంద్ర చారి అభినందించి, వారి భవిష్యత్తు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఫలితాల సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్లు ఎం. శ్రీనివాస్ యాదవ్ మరియు మమత పాల్గొన్నారు.

### మేడే, కార్యక్రమాన్ని విజయవంతం చేయండి సీఐటీయూ పిలుపు

-మేడే, కరపత్రం బోయిన్ పల్లి గ్రామములో హమాలీల ఆధ్వర్యంలోవిడుదల



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండల కేంద్రంలో జరిగే మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈరోజు బోయిన్పల్లి మండలకేంద్రములో హమాలి కార్మికుల ఆధ్వర్యంలో సిఐటియు పక్షాన మేడే కరపత్రం విడుదల చేయడం జరిగింది. మే ,ఒకటో తేదీన బోయిన్పల్లి,మండల కేంద్రంలో జరిగే మేడే,జెండా కార్యక్రమానికి అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సిఐటియు పక్షాన కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గురిజాల శ్రీధర్, హమాలీ సంఘం అధ్యక్షులు, కార్యదర్శి, మరియు హమాలి కార్మికులుపాల్గొన్నారు.

## గుండ్లపాడు గ్రామంలో గోదాం ను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి





-ఉద్దేశపూర్వకంగానే మొక్కజొన్న రైతులను........
-ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.........
-అధికారులను సమన్వయం చేయడంలో ఎమ్మెల్యే విఫలం........
-మక్కల దిగుబడి కొనుగోలు గోదాములు నిల్వ సామర్థ్యం పైన ఎమ్మెల్యేకు అవగాహన లేదు.......
-పేరుకే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది........
-రైతుల పట్ల ప్రభుత్వానికి ప్రేమ లేదు.............
-45 డిగ్రీల ఎండలో రోజులు నెలలు గడుస్తున్న కాంటాల కోసం రైతుల ఎదురుచూపులే........
-గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయంలో ముందు చూపుతో లక్ష మెట్రిక్ టన్నుల గోదాములను నిర్మాణం చేశామని.........
-ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల తరఫున ఏమి చేసిందని దుయ్యపట్టారు........
-నేటి నుంచి బిఆర్ఎస్ పార్టీ రైతులకు మద్దతుగా నిరసనలు చేస్తాం....
-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండలం గుండ్లపాడు గ్రామంలో ఎస్ డబ్ల్యూ సి గోదాంను పరిశీలించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ..ఈ సందర్భంగా మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే మక్కజొన్న రైతులను ఇబ్బంది పెడుతున్నది . వ్యవసాయ శాఖ, మార్క్ఫెడ్, ఎస్ డబ్ల్యూ సి సివిల్ సప్లై శాఖ, రెవెన్యూ,మార్కెట్,పోలీస్ శాఖలను సమన్వయం చేయడంలో ఎమ్మెల్యే విఫలం గోదాముల నిల్వ సామర్థ్యం తెలియకుండానే అధికారులు వాహనాలను పంపిస్తున్నారు, రోజుల తరబడి వాహనాలు క్యూలో ఉంటున్నవి మక్కల దిగుబడి, కొనుగోలు, గోదాముల నిల్వ సామర్థ్యం పైన స్థానిక ఎమ్మెల్యేకు అవగాహన లేదు ప్రభుత్వం పేరుకే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది రైతులు పండించిన పంట మొత్తం కూడా ప్రైవేట్ వ్యక్తులు దలార్ల పాలవుతుంది, దోపిడీకి కాంగ్రెస్ ప్రభుత్వమే సహకరిస్తుంది, మక్కల కొనుగోలులో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు రైతుల నుండి వ్యతిరేకత రాకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు, మంత్రుల కార్యాలయాలు ముట్టడి చేస్తారని భయంతోనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది తప్ప నిజంగా రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వనికి ప్రేమ లేదు గన్ని సంచులు, సుతిలి దారం, ట్రాన్స్పోర్ట్ మొత్తం రైతులపైనే భారం మోపింది

40 రోజులుగా రైతులు 45 డిగ్రీల ఎండలో కల్లాల వద్ద ,మార్కెట్లో ,రోడ్ల పైన మక్కలు పోసి, కాంటాల కోసం ఎదురుచూస్తున్నారు, వరంగల్ జిల్లాలో ఇప్పటివరకు ప్రభుత్వం 20% కూడా మక్కలు కొనుగోలు చేయలేదు.. వడ్ల మక్కల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద ఎలాంటి ప్రణాళిక లేదు రైతుల వద్ద కొనుగోలు చేసిన మక్కలకు ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు, భవిష్యత్తులో ఎలా చెల్లిస్తారో కూడా ప్రభుత్వనికి స్పష్టత లేదు, నేను శాసనసభ్యులుగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో 42 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు, ప్రతి మండలంలో ఆరు నుంచి ఏడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి త్వరితగతిన పంట కొనుగోలు ప్రక్రియ చేశాము..ఇప్పుడు నర్సంపేట నియోజకవర్గం లో 90 వేల ఎకరాలలో మొక్కజొన్న పంట పండితే కేవలం ఆరు కొనుగోలు కేంద్రాలను మాత్రమే ప్రారంబించింది.మండలానికి ఒకటి మాత్రమే పెట్టి ప్రభుత్వం రైతులను మోసం చేసింది. పిఎసిఎస్ సెంటర్లను, ఎఫ్ పి ఓ లను,ఐకేపీలను రైతు సంఘాల కొనూగోలు సెంటర్లను తొలగించారు,వడ్ల కొనుగోలు కేంద్రాలను వారి సొంత పార్టీ నాయకులకు ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే ఇప్పుడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆ స్థాయిలో ఎందుకు ఏర్పాటు చేయలేదు, నేను శాసనసభ్యుడిగా నర్సంపేట నియోజకవర్గంలో ఆరు మండలాలలో రైతుల సంక్షేమం కోసం ముందు చూపుతో లక్ష మెట్రిక్ టన్నుల గోదాములను నిర్మాణం చేశాను పాకాల రంగయ్య చెరువు ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని నియోజకవర్గానికి ఇవ్వడంతో నేడు అత్యధికంగా పంట దిగుబడి సాధించాము కొనుగోలు నిలువ సామర్థ్యానికి అన్ని రకాల సౌకర్యాలు ఐదు సంవత్సరాల క్రితమే నేను ఏర్పాటు చేశాను ఇన్ని వసతులు ఉన్నప్పటికీ ఎందుకు ఆలస్యం అవుతుందో స్థానిక ఎమ్మెల్యే, అధికారులు ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి ....పంట కొనుగోలు ఆలస్యం కావడానికి 100% స్థానిక ఎమ్మెల్యే అధికారులే బాధ్యులు. నేటి నుంచి బిఆర్ ఎస్ పార్టీ రైతులకు మద్దతుగా మక్కలు కొనుగోలు చేయాలని ప్రభుత్వం పైన అన్ని రకాల పోరాటాలు,నిరసనలు చేస్తుంది.

## విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

-విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా

కామారెడ్డి , ఏప్రిల్ 30,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 11 నుండి నిర్వహించనున్న విద్యాశాఖ వారోత్సవాలను సమర్ధవంతంగా, ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి యోగితా రాణా అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడుతూ, ఏడు రోజులపాటు నిర్వహించాల్సిన కార్యక్రమాలపై మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమం మూడవ రోజున జిల్లాలోని సర్పంచ్‌లతో పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించి, విద్యాశాఖ చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని విద్యార్థుల కోసం సెలవుల్లో జిల్లాలో రెండు కేంద్రాల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ఫెయిల్ అయిన విద్యార్థులందరూ ఈ శిక్షణకు హాజరయ్యేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరంలో అకాడమిక్ ప్యానెల్ ఇన్‌స్పెక్షన్ బృందాలను ఏర్పాటు చేసి పాఠశాలలను తనిఖీ చేయడం ద్వారా గుణాత్మక విద్యను పెంపొందించాలని సూచించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్స్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి మానివేసిన విద్యార్థులను తిరిగి బడికి హాజరయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వర్క్‌సైట్‌లు ఉన్న ప్రాంతాల్లో వర్క్‌సైట్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ దినోత్సవాన్ని జిల్లా, మండల స్థాయిలో ఘనంగా నిర్వహించాలని సూచించారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పెండింగ్‌లో ఉన్న టాయిలెట్ నిర్మాణాలను పూర్తి చేయాలని, ప్రజా పాలన కార్యక్రమాల్లో భాగంగా పెయింటింగ్‌లు, ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో సమగ్ర శిక్ష ఆర్థిక లావాదేవీలను స్పర్శ పోర్టల్‌కు బదిలీ చేయనున్నట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, సమన్వయకర్తలు వేణుగోపాల్, రాఘవేందర్, అసిస్టెంట్ ఇంజనీర్ సంతోష్ పాల్గొన్నారు.



## పాఠశాలల్లో చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వ్యవస్థ

-కామారెడ్డి జిల్లా మోడల్‌ను రాష్ట్ర స్థాయిలో అమలు

కామారెడ్డి , ఏప్రిల్ 30,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, హక్కుల పరిరక్షణ కోసం ప్రతి పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడిని చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ గా నియమించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ లీగల్ సెల్ అథారిటీ సహకారంతో అమలు చేస్తున్న విషయం విదితం. ఈ సందర్భంగా తెలియజేయునది ఏమనగా, ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో అమలు చేస్తున్న ఈ కార్యక్రమం, కామారెడ్డి జిల్లాలో ముందుగా విజయవంతంగా అమలు చేసిన నమూనా (మోడల్)కు ప్రతిరూపం గా తీసుకోబడింది. కామారెడ్డి జిల్లాలో ఈ కార్యక్రమం కింద:ప్రతి పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడిని చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ గా నియమించడం జరిగింది. విద్యార్థుల భద్రత, హక్కుల పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడినవి. శారీరక శిక్షలు, బుల్లీయింగ్ నివారణ, అమలు పై ప్రత్యేక దృష్టి సారించబడినది. ప్రమాదానికి లోనయ్యే పిల్లలను గుర్తించి, వారికి అవసరమైన సేవలు కల్పించేందుకు చర్యలు తీసుకోబడినవి. జిల్లా బాలల సంరక్షణ విభాగం మరియు న్యాయ సేవా సంస్థలతో సమన్వయం ఏర్పరచబడినది. కామారెడ్డి జిల్లాలో విజయవంతంగా అమలైన ఈ విధానం, విద్యార్థులకు సురక్షితమైన, బాలమిత్ర వాతావరణాన్ని సృష్టించడంలో కీలక పాత్ర పోషించింది. ప్రస్తుతం రాష్ట్ర స్థాయిలో ఈ కార్యక్రమం విస్తరించబడటం, కామారెడ్డి జిల్లా ఉత్తమ ఆచరణగా నిలిచినదని స్పష్టం చేస్తుందిజిల్లా కలెక్టర్ చేతుల మీదుగా



దత్తత కార్యక్రమం నిర్వహణ జిల్లాలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బాల సాధనం నుండి ఒక చిన్నారిని దత్తతకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అనాథ మరియు పరిత్యజించిన పిల్లలకు కుటుంబ ప్రేమ, సంరక్షణ అందించడానికి దత్తత ఒక శ్రేష్ఠమైన మార్గమని తెలిపారు. దత్తత ప్రక్రియ పూర్తిగా చట్టబద్ధంగా, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్వహించబడినట్లు తెలిపారు. పిల్లల హక్కులు, భద్రత మరియు సంక్షేమం పరిరక్షణకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి ప్రమీల, జిల్లా సంక్షేమ అధికారి, స్రవంతి డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మరియు స్వామి డిసిపియు మరియు దత్తత తీసుకున్న తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రజలు దత్తతపై అవగాహన పెంచుకొని, అర్హత కలిగిన పిల్లలకు మంచి భవిష్యత్తు అందించడానికి ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ పురోగతిని సమీక్షించిన తాసిల్దార్ రియాజుద్దీన్





పరకాల గీసుకొండ ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక


గీసుగొండ మండలంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని తహసీల్దార్ రియాజుద్దీన్ సూచించారు. ఎంపీడీఓ కార్యాలయం మీటింగ్ హాల్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మండలంలోని వివిధ పోలింగ్ కేంద్రాలలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ మ్యాపింగ్ పురోగతిని ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా గీసుగొండ మండలంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రస్తుతం 74.15 % శాతం మేర పూర్తయిందని అధికారులు తెలియజేశారు. ఈ పురోగతిని మరింత పెంచి, నిర్ణీత గడువులో 90 శాతానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ఆదేశించారు. మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి బీఎల్ఓలు, సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎస్ఐఆర్ అనుసంధానంలో భాగంగా ఓటర్లు 2002 ఓటర్ల జాబితాను ఆధారంగా తీసుకుని తమ పేరు, తల్లిదండ్రులు లేదా తాతల వివరాలను పరిశీలించి సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని కోరారు. అలాగే తహసీల్దార్ ఆర్డీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను వినియోగించుకోవాలని సూచించారు. మండలంలోని గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు, సర్పంచ్‌లు ప్రజల్లో ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించి, ప్రతి ఓటరు అనుసంధాన కార్యక్రమంలో పాల్గొనేలా సహకరించాలని తహసీల్దార్ కోరారు. గీసుగొండ మండల ప్రజలు ఎవరైనా సందేహాలు ఉంటే తమ సంబంధిత బీఎల్ఓలను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ప్రతి కాలనీ పెద్దలు, సంఘాల నాయకులతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించి, అనుసంధాన కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రియాజుద్దీన్, బీఎల్ఓ సూపర్వైజర్లు మరియు బీఎల్ఓలు పాల్గొన్నారు.

# పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు త్రాగునీటి సేవకు ముందడుగు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక

రాబోయే పెద్ద హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల సేవార్థం ముందస్తుగా సేవా కార్యక్రమాలు ఈ సందర్భంగా శ్రీమతి శ్రీ మర్రి లక్ష్మీరాజ్యం , రాజేశ్వరి కలిసి భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు వాటర్ బాటిల్స్‌ను అందజేశారు. ఈ వాటర్ బాటిల్స్‌ను సాయి రూపా చారిటబుల్ ట్రస్ట్‌కు అందజేయడం జరిగింది. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏద్దండి రాజు వాటిని స్వీకరించి, హనుమాన్ జయంతి రోజు ఆలయానికి భారీగా వచ్చే భక్తులకు ఈ త్రాగునీటి సదుపాయం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ, పండుగ రోజున భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే నేపథ్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. భక్తులకు త్రాగునీరు అందించడం గొప్ప సేవగా భావిస్తూ, మర్రి లక్ష్మీరాజ్యం రాజేశ్వరి గారి సేవాభావాన్ని ప్రశంసించారు. రాబోయే పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా ఈ విధంగా ముందస్తుగా చేపట్టిన సేవా కార్యక్రమం స్థానికంగా మంచి స్పందనను పొందుతోంది. భక్తులు ఇలాంటి సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, పండుగను సుఖసంతోషాలతో జరుపుకునేందుకు అందరూ సహకరించాలని కోరుతున్నారు.





# నేడు ప్రపంచ కార్మిక ది నోత్సవం.మేడేఎందుకు జరుపుకుంటారు

కామారెడ్డి, ఏప్రిల్ 30,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కార్మికుల ఐక్యతకు పోరాటాలకు చారిత్రక చైతన్య దినం. చికాగో లో. హై మార్కెట్ లో కార్మికులు. కనీస పని గంటలు,విశ్రాంతి గంటల కోసం కార్మికులు చేసిన పోరాటం లో పోలీసులు జరిపిన కాల్పుల్లో చాలామంది. కార్మికులు. చనిపోయారు. వారు చేసిన త్యాగాలకు ,రక్తతర్పణం కు ప్రతిఫలంగా కార్మికుల దినోత్సవం జరుపుకుంటారు ఈ చైతన్యం ప్రపంచ కార్మికులకు చైతన్య. జ్యోతిగా ప్రసరించింది. 1990 నుంచి 1920 వరకు పెట్టుబడిదారి వ్యవస్థలోని దేశాలలోని విధానాలకు వ్యతిరేకంగా సోషలిస్ట్. దేశాలు కార్మికులకు మద్దతుగా ఉద్యమాలు చేశాయి. నాజీ లకు వ్యతిరేకంగా కూడా మే డే నిర్వహించే వారు. ఇటలీ, స్పెయిన్ నియంతల పాలనలో. కూడా కార్మికు లు తమ. హక్కుల. సాధనకు ఉద్యమాలు నిర్వహించే వారు. ఇటలీ లో. ముస్సోలిని, స్పెయిన్. లో ఫ్రాంకోలిన్ కార్మికుల. ఉద్యమాలను తీవ్రంగా అణచి వేశారు 1848 లో మార్క్సిస్ట్ సిద్ధాంత కర్త కమ్యూనిస్ట్ మానిఫెస్టో ప్రపంచ దేశాలు అన్ని స్ఫూర్తి. పొంది. కార్మికుల. ఉద్యమాలకు మద్దతు గా నిలిచాయి. ఒక. విచిత్రం ఏమిటంటే పూర్తి ఉదారవాదం పెట్టుబడి దారి దేశం ఆయన చికాగో కూడా కార్మికుల. ఉద్యమానికి వేదిక అయ్యింది. ప్రపంచ. వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలు కార్మికుల, కర్షక కుల. హక్కుల స్ఫూర్తిగా నిలిచింది మే డే. ఒక రకంగా సంక్షేమ పథకాలకు రూపకల్పన చేస్తే కనీస వేతనాలకు రూపకల్పన ప్రేరణగా నిలిచింది. 1889 ప్యారిస్ లోజరిగిన ఇంటర్నేషనల్ సమావేశం లో కనీస 8గంటల పనిదినాలు అమలులోకి వచ్చింది. భారత రాజ్యాంగం లోని ఆదేశిక సూత్రాలలోని సామ్యవాద నియమాలు ప్రాథమిక. హక్కులు 23, 24నిబంధనలు కట్టు బానిసత్వం, దోపిడి, వ్యభి చారం ,శ్రమ దోపిడి నుండి రక్షించడమే కాకుండా, 24వ నిబంధన బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిస్తుంది. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం, కార్మికులకు ఉచితబీమా, ఈ.ఎస్. ఐవైద్య సౌకర్యాలు, ప్రమాద. బీమా, ఇతరఆర్థిక. ప్రయోజనాలు. కల్పించే చట్టాలు మేడే ఒక్కకల్పనే. ఒక ఉత్పత్తి శక్తులు గా కాకుండా కార్మికులుగా చూడవద్దు. యాంత్రీకరణ వల్ల చాలా. మంది ఉపాధి. కోల్పోయి భిక్షాటన చేస్తున్నారు. ప్రభుత్వం సంస్కరణలపేరుతో. పెట్టుబడులు. ఉపసంహరణ చేస్తూ, ప్రవేట్ గ్లోబల్ శ క్తులుప్రభావం తో ఉత్పత్తి రంగం నుంచిప్రభుత్వాలు పూర్తి స్థాయిలో తప్పుకుంటున్నాయి తెలంగాణ, ఆంధ్రప్రదే శ్లో ప్రముఖ పరిశ్రమలు మూత పడ్డాయి విశాఖ పట్టణం స్టీల్ ప్యాక్టరీ విషయం లో ఏదో ఒక్క రోజు ఇదే జరుగవచ్చు. కేంద్రంలో రాష్ట్రాలలో ఏ. ప్రభుత్వాలు ఉన్న. అదే స్థితి కొనసాగుతుంది విద్యాసంస్థల్లో, ఇతర చదువుకున్న వారికికనీసవేతనాలు. లేవు. కమ్యూనిస్టుసిద్ధాంతాలు న్వాలేవేసే కమ్యూనిస్ట్ పార్టీల పాలనలో కార్మికు లకు న్యాయం పూర్తి స్థా యిలో జరగాలి




# మండల టాపర్ వేదశ్రీ, ప్రథమ ద్వితీయ విద్యార్థులకు ఘన సన్మానం

పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 30 .

పోతంగల్ మండల కేంద్రంలోని పిఎం. శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల టాపర్గా నిలిచిన వేదశ్రీ విద్యార్థినికి పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన ప్రథమ ద్వితీయ తృతీయ విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాభివృద్ధికారి ఎల్ శంకర్ తహసిల్దార్ విష్ణు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమానికి హాజరై స్థానిక సర్పంచ్ కల్లూరి సంధ్య హన్మండ్లు రితీష్ పాజిబా విద్యార్థిని విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. వారు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నతమైన విద్యను అభ్యసించడానికి పై చదువులకు వెళ్ళుటకు మంచి మార్కులు సంపాదించి నందుకుగాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిలు డిప్యూటీ ఎమ్మార్వో పాఠశాల చైర్మన్ అనురాధ గ్రామ పెద్దలు సుధాం లక్ష్మణ్ శంకర్ విశ్రాంతి ఉపాధ్యాయులు నాగయ్య పంచిరెడ్డి అనిల్ ఉపాధ్యాయులు నాగనాథ్ హనుమాన్లు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. పీఎం శ్రీ జడ్.పి. హెచ్. ఎస్ పోతంగల్ పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను గౌరవనీయులు మండల రెవెన్యూ అధికారి శ్రీ విష్ణు సార్గారిచే మరియు మండల విద్యాధికారి శ్రీ యల్ శంకర్ సార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సాయిల్ సార్ అదేవిధంగా డిప్యూటీ ఎమ్మార్వో మరియు గ్రామ సర్పంచ్ శ్రీమతి కల్లూరి సంధ్య గారు, ఏ ఏ సి చైర్మన్ అనురాధ గారిచే విద్యార్థులను ఘనంగా సన్మానించుకోవటం జరిగింది .2026 10వ తరగతిలో పోతంగల్ పాఠశాల నుండి కుమారి వేదశ్రీ 567 మార్కులతో మండల టాపర్ గా నిలవడం జరిగింది జి రితీష్ 542 మార్కులతో ద్వితీయ స్థానంలో , ఫాజిబా 519 మార్కుల తో తృతీయ స్థానంలో నిలవడం జరిగినది.. ఈ మార్కులు సాధించేందుకు కృషిచేసిన ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మార్వో గారు శుభాభివందనాలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శ్రీ సూధం లక్ష్మణ్ సార్ గారు, సూధం శంకర్ సార్ గారు, రిటైర్డ్ ఉపాధ్యాయులు నాగయ్య సార్ గారు, పంచ రెడ్డి అనిల్ గారు, ఉపాధ్యాయులు నాగనాథ్ హనుమాన్లు గారు మరియు ఇతర గ్రామ పెద్దలు పాల్గొనటం జరిగింది.




## ఇందిరమ్మ లబ్ధిదారుల గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



కామారెడ్డి , ఏప్రిల్ 30,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబీబీపేట మండలం యాడారం గ్రామంలో కుమార్ గౌడ్ ఇందిరమ్మ ఇల్లు నూతన గృహ ప్రవేశం లో గురువారం కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## అక్రిడేషన్ కమిటీ సభ్యులతో సమావేశమైన కలెక్టర్



కామారెడ్డి, ఏప్రిల్ 30,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశం మందిరం లో అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన కమిటి సభ్యులతో సమావేశం నిర్వహించి జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు 252 జి ఓ ప్రకారం అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా అర్హులైన జర్నలిస్టులకు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ద్వారా అక్రిడిటేషన్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరగాలని తెలిపారు. ఈ సందర్బంగా అక్రిడిటేషన్ కొరకు దరఖాస్తులు చేసుకున్న వాటిని పరిశీలించి, ఈ నెల 30 వరకు ముగియనున్న అక్రిడిటేషన్ కాలపరిమితిని వచ్చే నెల మే 31 వరకు పొడిగించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డి పి ఆర్ ఓ, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఫిన్లాండ్ సందర్శించిన ఉపాధ్యాయురాలిని అభినందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి, ఏప్రిల్ 30,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

విద్యాశాఖ ఎక్స్‌పోజర్ విజిట్‌లో భాగంగా ఫిన్లాండ్‌ను సందర్శించిన కామారెడ్డి జిల్లా గాంధారి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీమతి భవాని ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం కలెక్టర్ సాంబార్లోఅభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు భవాని, ఫిన్లాండ్‌లోని విద్యా విధానం, విద్యారంగ పరిస్థితులను కలెక్టర్‌కు వివరించారు. అక్కడి పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులు, మాతృభాషకు ఇచ్చే ప్రాధాన్యత, వృత్తి విద్యకు కల్పిస్తున్న ప్రోత్సాహం గురించి తెలియజేశారు. ఫిన్లాండ్‌లో అమలవుతున్న ఉత్తమ విద్యా విధానాల్లో కొన్నింటినైనా జిల్లాలోని పాఠశాలల్లో అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు వినూత్న విధానాలను అనుసరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, విద్యాశాఖ సమన్వయకర్తలు వేణుగోపాల్, నాగవేందర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అద్భుత ఫలితాలు

-ప్రిన్సిపల్ రామస్వామి

నర్సంపేట/దుగ్గొండి/ ఏప్రిల్ 30 తెలంగాణ పత్రిక




మండలంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల హవా కొనసాగింది. రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలదే హవా అలాగే దుగ్గొండి మండలం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కందికొండ లోకేష్ 554 సాధించరు, వానరాశి మునీశ్వర 529, బత్తుల సంజన 523, మిగతా విద్యార్థులు కూడా అద్భుత ఫలితాలను సాధించారని , అద్భుత ప్రతిభ కనబరిచినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అద్భుత ఫలితాలు బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లలోనే ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ రామస్వామి పేర్కొన్నారు... ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు....

# పది ఫలితాలలో మిర్యాలగూడ నియోజకవర్గ టాపర్ గా పల్లె అలేఖ్య




**మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 30:(తెలంగాణ పత్రిక):-**

ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో మాడుగులపల్లి మండలం తోపుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన పల్లె అలేఖ్య ఉత్తమ ప్రతిభను చూపింది. 600 మార్పులకు గాను 573 మార్కులను సాధించి ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మిర్యాలగూడ నియోజకవర్గ టాపర్ గా, నల్లగొండ జిల్లా స్థాయిలో 4వ స్థానంలో నిలిచింది. ప్రస్తుతం లోనే తండ్రిని కోల్పోయిన పల్లె అలేఖ్య తల్లి మతిస్థిమితం లేకపోవడంతో పెద్దమ్మ కత్తుల కలమ్మ సంరక్షణలో ఉండి విజయనభ్యసించింది. ఒకటి నుండి 10వ తరగతి వరకు తోపుచర్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన పల్లె అలేఖ్య ఇటీవల వెల్లడించిన పదవ తరగతి ఫలితాలలో పాఠశాల, మండల, నియోజకవర్గ టాపర్ గా నిలిచింది. పదవ తరగతిలో ప్రతిభను చూపి ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాల, గ్రామం, మండలం, నియోజకవర్గానికి వన్నెతెచ్చిన మల్లె అలేఖ్యను క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మ స్థైర్యాన్ని నింపిన పెద్దమ్మ కత్తుల కలమ్మ తో పాటు ప్రోత్సహించిన పాఠశాల ఉపాధ్యాయుల కృషి ని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా పల్లె అలేఖ్య మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత పట్టుదలతో విద్యనభ్యసించి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించి చేరదీసిన పెద్దమ్మకు తన కుటుంబానికి అండగా ఉంటారని ధీమా వ్యక్తం చేసింది.

# కామారెడ్డి జిల్లా రెడ్ జోన్

**కామారెడ్డి, ఏప్రిల్ 30,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి జిల్లాలో ఎండలు సెగలు పుట్టిస్తున్నాయి. ఉష్ణోగ్రతలు 45-46 డిగ్రీలకు చేరడంతో జిల్లాను 'రెడ్ జోన్'గా ప్రకటించినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవీందర్ గౌడ్ తెలిపారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉదయం 11 గంటలలోపే అన్ని పనులు పూర్తి చేసుకోవాలని, అత్యవసరమైతే తప్ప ఎండలోబయటకు రావొద్దని హెచ్చరించారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు వహించాలని కోరారు. వడదెబ్బ తగలకుండా తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తరచూ నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటివి తాగుతూ డీహైడ్రేషన్బారిన పడకుండా చూసుకోవాలని సూచించారు. తలతిరగడం, వాంతులు, నీరసం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు , అవసరమైన మందులు అందుబాటులో ఉంచామని, వడదెబ్బ కేసులపై ప్రత్యేక దృష్టి సారించామని డీఎంహెచ్‌వో వెల్లడించారు.

# ఆర్టీఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రజావాణి ఫిర్యాదుపై అధికారుల స్పందన



**భిక్కనూరు ఏప్రిల్ 30 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**

మండల కేంద్రంలో గల ఎస్.వి. ఫంక్షన్ హాల్ పై సోమవారం జిల్లా కలెక్టర్ లో నిర్వహించిన ప్రజావాణిలో మండల కేంద్రానికి చెందిన ఆర్టీఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గంగల రవీందర్ ముదిరాజ్ ఫిర్యాదు మేరకు అధికారులు తక్షణమే స్పందించి, భిక్కనూరు ఎస్.వి.ఫంక్షన్ హాల్ అక్రమ అనుమతులు,మరియు ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ వంటి అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన విషయంపై గురువారం రోజున మండల రెవెన్యూ సర్వేర్, గ్రామ జి.పి.ఓ, గ్రామపంచాయతీ సీనియర్ అసిస్టెంట్ సిద్ధరాములు,ఇరిగేషన్ శాఖ అధికారి ఆనందం పర్యవేక్షణలో డిజిటల్ సర్వేను ప్రారంభించారు,ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సర్వే పూర్తి చేసిన తదుపరి పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్ గారికి త్వరలోనే అందిస్తామని తెలిపారు.

# పోలీసు అధికారుల సేవలు వెలకట్టలేనివి

**-పదవీ విరమణ పొందిన పోలీసు సిబ్బందికి ఘన సన్మానం చేసిన సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్**

**రంగారెడ్డిజిల్లా,శేరిలింగంపల్లిఏప్రిల్ 30,(తెలంగాణ పత్రిక)**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన ఏడుగురు పోలీసు సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రిటైర్ అయిన సిబ్బందికి పెన్షన్ పత్రాలు అందజేసి, పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ యూనిఫాం పోలీసుకు రెండో చర్మంలాంటిదని, ప్రజల కన్నీరు తుడిచి వారికి నిస్వార్థంగా సేవలందించిన ప్రతి పోలీసు అధికారి పదవీ విరమణ సమయంలో గర్వపడాలని అన్నారు. ప్రతి పోలీసు అధికారి తన కుటుంబానికి రుణపడి ఉండాలని, విధుల నిర్వహణలో కుటుంబ సభ్యులు ఎన్నో త్యాగాలు చేస్తారని గుర్తు చేశారు. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రతిరోజూ వ్యాయామం చేయాలని, సమాజంలోని ప్రతి పౌరుడితో సానుభూతి, గౌరవంతో మెలగాలని సూచించారు. పదవీ విరమణ చేసిన పోలీసులు తమ అనుభవంతో పోలీస్ శాఖకు అవసరమైనప్పుడు సలహాలు, సూచనలు అందించాలని కోరారు. ఇదే సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ అదనపు డీసీపీ రవికుమార్ డీసీపీగా పదోన్నతి పొందినందుకు సీపీ అభినందనలు తెలిపారు. తన పదవీ విరమణ సందర్భంగా ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఒక కానిస్టేబుల్ కుమారుడిగా కెరీర్ ప్రారంభించి నేడు డీసీపీ స్థాయికి ఎదగడం గర్వంగా ఉందన్నారు. పోలీస్ శాఖలో శారీరక శ్రమతో పాటు మానవ సంబంధాల అవగాహన, మేధోపరమైన కృషి కూడా అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. తన విజయ ప్రస్థానంలో కుటుంబ సభ్యుల సహకారం మరవలేనిదని భావోద్వేగంగా గుర్తు చేసుకున్నారు. సైబరాబాద్ పరిధిలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన వారిలో ట్రాఫిక్-2 డీసీపీ రంజన్ రతన్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ పి. వెంకట్ రెడ్డి, ఏఆర్ఎస్ఐ కె. మురళీధర్, ఏఆర్ఎస్ఐ ఎన్. కృష్ణ, ఏఎస్ఐ వి. వెంకట సూర్యనారాయణ రాజు, డి. రాములు, జి. అశోక్ ఉన్నారు. వారి సేవలను ఉన్నతాధికారులు అభినందిస్తూ, భవిష్యత్తులో ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి.ఎస్. సుధీంద్ర, సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్, మహిళలు మరియు చిన్నారుల భద్రత విభాగం డీసీపీ సృజన కర్ణం, ఎస్‌బీ అదనపు డీసీపీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు..



# నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహణ







**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 30**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతన మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హత కలిగిన జర్నలిస్టులకు పారదర్శకంగా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జారీ ప్రక్రియను కచ్చితంగా అమలు చేయాలని, ముఖ్యంగా జి.ఓ. నెం. 252లో పేర్కొన్న నియమ నిబంధనలను కట్టుదిట్టంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు. అక్రిడిటేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా, నిజాయితీతో పరిశీలన చేపట్టి అర్హులైన వారికి మాత్రమే కార్డులు జారీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధుల సేవలను గౌరవిస్తూ, వారికి అవసరమైన సౌకర్యాలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాలిపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించిన ఎమ్మెల్యే

**కామారెడ్డి ,ఏప్రిల్ 30, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంమద్నూర్ మండలం శేఖాపూర్ గ్రామంలో నిన్న రాత్రి పంట పొలాల్లో మొక్కజొన్న పంటకు అగ్ని ప్రమాదం సంభవించి విస్తారంగా పంట కాలిపోయింది.విషయం తెలుసుకున్న జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతారావు గురువారం గ్రామానికి చేరుకుని బాధిత రైతుల పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడి ఘటనపై పూర్తి వివరాలు సేకరించి, అగ్ని ప్రమాదానికి గల కారణాలను సమగ్రంగా విచారణ చేయాలని ఆదేశించారు. అలాగే పంట నష్టాన్ని అంచనా వేసి వెంటనే నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. రైతులు ఎదుర్కొన్న నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచిస్తూ, రైతులకు అండగా ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా కల్పించారు.



# 10 ఎకరాల మొక్కజొన్న పంట దగ్ధం

**ముధోల్:30ఏప్రిల్(తెలంగాణ పత్రిక)**

మండలంలోని తరోడ గ్రామంలో పది ఎకరాల మొక్కజొన్న పంట షార్ట్ సర్క్యూట్ తో గురువారం దగ్ధమైంది. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. షకీల్ ఖాన్ కు చెందిన 8 ఎకరాలు,సికిందర్ అలీ కి చెందిన 2 ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేశారు. మొక్కజొన్న పంటను మూర్పిడి చేద్దామని సిద్ధంగా ఉంచారు. దీంతో గురువారం మధ్యాహ్నం ఒకేసారి విద్యుత్ తీగల్లో మంటలు చెలరేగడంతో 10 ఎకరాల పంట కాలి బూడిదయింది. చేతికి వచ్చిన పంట ఒకేసారి రైతు కళ్ళ ముందు అగ్నికి ఆహుతి కావడంతో రైతు బోరున విలపించాడు. నష్టపోయిన మొక్కజొన్న విలువ సుమారు రూ.3లక్షల50 వేలు ఉంటుందని రైతులు తెలిపారు. వ్యవసాయ పంట పొలాల్లో విద్యుత్ తీగలు చేతకంది దశలో ఉన్నాయని పలుమార్లు విద్యుత్ అధికారులకు చెప్పిన పట్టించుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143